

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

రాష్ట్రంలో రాజకీయ హింస, శాంతిభద్రతలపై ఈసీ తక్షణమే దృష్టి పెట్టాలి. ఎస్పీలు పరమేశ్వరరెడ్డి, రఘువీర్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి వైసీపీకి అనుకూలం. ముగ్గురు ఎస్పీల అండతోనే వైసీపీ గూండాలు చెలరేగుతున్నారు. కుర్చీ దిగిపోయే ముందూ వైసీపీ హింసా రాజకీయాలు చేస్తోంది. గిద్దలూరులో మునయ్య, నంద్యాలలో ఇమామ్ హత్యలను ఖండిస్తున్నాం. ఓటమి భయంతోనే టీడీపీ కార్యకర్తలపై వైసీపీ దాడులు.

- నారా చంద్రబాబునాయుడు

## గుంటుపల్లి కన్నుమూత

చంద్రబాబు, అచ్చెన్నాయుడు, లోకేష్, నేతల సంతాపం

3

## పిఠాపురంలో లక్ష మెజారిటీతో గెలుస్తా - పవన్

9



## దిగిపోయే ముందూ హింసా రాజకీయాలేనా?

జగన్‌రెడ్డిపై మండిపడ్డ చంద్రబాబు

- రాష్ట్రంలో రాజకీయ హింస, శాంతి భద్రతలపై ఈసీ తక్షణమే దృష్టి పెట్టాలని వినతి
- పార్టీ కార్యకర్తలు మునయ్య, ఇమామ్ హుస్సేన్ హత్యలను ఖండించిన టీడీపీ అధినేత

- వివరాలు 3 పేజీలో..

### జగన్‌రెడ్డి గత మేనిఫెస్టో... అపవిత్రం ఆసాంతం

# సంక్షేమం ముసుగున పేదలకు భారీగా టోపీ

- గత ఎన్నికల మేనిఫెస్టో పవిత్ర గ్రంథంతో సమానమన్న జగన్‌రెడ్డి
- తాను నమ్మిన దేవుని సాక్షిగా అమలు చేస్తానని హామీ
- అడుగడుగునా మాట తప్పుడు.. మడమ తిప్పుడు..
- లబ్ధిదారుల సంఖ్యలోనూ, ఇస్తానన్న సాయంలోనూ కోతలు
- మద్యాన్ని నిషేధించాకే తిరిగి ఓట్లు అడుగుతానని డాంబికాలు
- ఏరులై పారిస్తూ ప్రజల నుండి రూ.లక్షా పాతికవేల కోట్లు పిండిన వైనం
- సంక్షేమ పథకాల అమలులో రూ.2 లక్షల కోట్ల మోసం
- ఈ ఎన్నికల మేనిఫెస్టో అంటూ కొత్త మోసాలకు తెర

2



### 65 కౌంట్‌డౌన్ కామెంట్రీ



జగన్ రోడ్డుమ్యాప్ ఫిక్సైందట. భద్రతా కారణాల సాకు చూపి ప్రజాధనంతో హెలీకాప్టర్లలో చక్కర్లుకొట్టిన జగన్ -జనాన్ని ముంచాలంటే మధ్యలోనే ఉండాలని నిర్ణయించుకున్నట్టున్నారు. గతుకుల రోడ్లపై అతుకుల బతుకుల నుంచి ఓట్లు రాబట్టేందుకు రోడ్ షోలకు సిద్ధమయ్యారు.

హెలికాప్టరు వీడినాడు
వైసీపీ -జోలెగాడు!
ఆకశాన్ని వదలిపెట్టి..
బస్సుయాత్ర పట్టినాడు!!

ఈ రోజున లేనిభయం
ఆ రోజున ఏలవచ్చె!
జనంవేయు ప్రశ్నలకు
సమాధానమేమి ఇచ్చె!!

బతుకంతా మాయలేగ
బతక నేర్చె.. నియంతా!
అధికారపు మోజులోన
దిగజారుటె -నీవంతా!!

ఎన్నాళ్లని నమ్ముతారు
ఫ్యానుగాలి అబద్ధాలు.!
ఆంధ్రజనం చెప్తారట
ఓటు తోటి సుద్దులు!

-మహాదేవ

## మంగళగిరిని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతా

- మీలో ఒకడిగా ఉంటూ సేవలందిస్తా... ఆశీర్వదించండి
- తటస్థ ప్రముఖులతో వరుస భేటీల్లో నారా లోకేష్

4



### రాష్ట్రంలో మళ్లీ పాతతరం రాజకీయాలు రావాలి!

బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమంలో యువనేత

- వివరాలు 5 పేజీలో..

### అటవీ, కాలువ, కొండ, రైల్వేస్థలాల్లో నివాసితులకు శాశ్వత పట్టాలిస్తాం!

తాడేపల్లి రచ్చబండ సభల్లో నారా లోకేష్

- వివరాలు 6 పేజీలో..

### నేటి నుంచి తిరిగి భువనేశ్వరి నిజం గెలవాలి

- నాలుగు రోజులు నాలుగు నియోజకవర్గాలు



2

### వైసీపీ రాక్షసజాతి పార్టీ

- గిద్దలూరులో టీడీపీ కార్యకర్త మూలయ్యను నరికి చంపటం దుర్మార్గం
- సొంతబాబాయిని గొడ్డలితో చంపిన నాయకులే వైసీపీ కార్యకర్తలకు ఆదర్శం
- వైసీపీకి ఫ్యాన్ గుర్తును రద్దు చేసి గొడ్డలి గుర్తు కేటాయించాలి
- అచ్చెన్నాయుడు ఆగ్రహం

2

### అయినవాళ్ల కోసం ఇష్టానుసారం ఖర్చుచేస్తున్న జగన్ ప్రభుత్వం

- జనవరిలో రెట్టింపైన రెవెన్యూ ఖర్చు
- వివరాలు తెలపకుండా రూ. 5 వేల కోట్ల అదనపు ఖర్చు
- ఆర్థిక అరాచకాలపై ధ్వజమెత్తిన తెదేపా నేత విజయ్‌కుమార్

8

### 'ప్రజాగళం'లో భద్రతా వైఫల్యం పోలీసుల కుట్రే

- ఎన్నికల కోడ్ వచ్చినా మారని పోలీసుల తీరు
- ప్రధాని హాజరైన సభలో బ్లూబుక్ నిబంధనలు పాటించని అధికారులు
- బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి
- మండిపడ్డ టీడీపీ నేత దీపక్‌రెడ్డి

9

### భద్రత కోసం హెలికాప్టర్‌లో తిరిగే ముఖ్యమంత్రి బస్సుయాత్ర ఎలా చేస్తారు

- జగన్‌రెడ్డికి ముప్పు ఉందని చెప్పిన డీజీపీ ఎలా అనుమతిస్తారు?
- నిలదీసిన టీడీపీ నేత అనం వెంకటరమణారెడ్డి
- పరదాలు కట్టుకుని బస్సుయాత్ర చేస్తారా అంటూ ఎద్దేవా

9

# దిగిపోయే ముందూ హింసా రాజకీయాలేనా?

## జగన్‌రెడ్డిపై మండిపడ్డ చంద్రబాబు

- రాష్ట్రంలో రాజకీయ హింస, శాంతి భద్రతలపై ఈసీ తక్షణమే దృష్టి పెట్టాలని వినతి
- పార్టీ కార్యకర్తలు మునయ్య, ఇమామ్ హుస్సేన్ హత్యలను ఖండించిన టీడీపీ అధినేత



అమరావతి(చైతన్యరథం): ఎన్నికల వేళ వైసీపీ మరింత రాజకీయ హింసకు దిగుతోందని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో 50రోజుల్లో కుర్చీ దిగి ఇంటికి పోయే ముందు కూడా జగన్ హింసా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. ఓటమి భయంతో తీవ్ర నైరాశ్యంలో ఉన్న వైసీపీ మూకలు టీడీపీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నాయన్నారు. "ప్రజాగళం సభకు వచ్చారన్న కారణంతో గిద్దలూరు నియోజకవర్గం, గడికోటకు చెందిన మునయ్యను గొడ్డళ్లతో నరికి దారుణంగా చంపేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం, చాగలమర్రిలో ఇమామ్ హుస్సేన్ అనే 21 ఏళ్ల యువకుడిపై కత్తులతో దాడి చేసి బలి తీసుకున్నారు. మాచర్లలో టీడీపీ కార్యకర్త సురేష్ కారును తగలబెట్టారు. ఈ మూడు ఘటనలపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలి. వైసీపీ గూండాల హత్యా, ఫ్యాక్షన్ రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నా.బాధిత కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుంది. ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి, నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి ముగ్గురూ వైసీపీకి అత్యంత అనుకూలమైనవారే. వైసీపీ నేతలతో సన్నిహిత సంబంధాలున్న ముగ్గురు ఎస్పీల అండ చూసుకునే వైసీపీ గూండాలు చెలరేగుతున్నారు. కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికల కమిషన్ కూడా రాష్ట్రంలో శాంతి భద్రతలపై తక్షణం దృష్టి సారించాలి. ఎన్నికల ముంగిట పెచ్చురిల్లుతున్న రాజకీయ హింస, శాంతి భద్రతల పరిస్థితిపై సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు నాయుడు కోరారు.

### టీడీపీ కార్యకర్త హత్య

గిద్దలూరు: వైసీపీ మూకల దాడిలో తీవ్రంగా గాయపడిన టీడీపీ కార్యకర్త మునయ్య మృతిచెందారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం పరమేశ్వరనగర్‌లో సోమవారం ఆయనపై వైసీపీ కార్యకర్తలు గొడ్డళ్లతో దాడి చేశారు. తీవ్ర గాయాలతో ఉన్న అతడిని తొలుత గిద్దలూరు నుంచి కర్నూలుకు... ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. మునయ్య అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందారు. బొప్పూడి వద్ద గత ఆదివారం జరిగిన ప్రజాగళం సభకు వెళ్లాడనే అక్కసుతో మునయ్యపై వైసీపీ కార్యకర్తలు గొడ్డళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు.



### టీడీపీ నేత గుంటుపల్లి

# అనారోగ్యంతో కన్నుమూత

పల్నాడు: టీడీపీ ముఖ్యనేత గుంటుపల్లి నాగేశ్వరరావు కన్నూమూశారు. అనారో గ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పో యారు. పల్నాడు జిల్లాకు చెందిన బీసీ నేత గుంటు పల్లి నాగేశ్వరరావు టీడీపీలో కీలకనేతగా ఉన్నారు. టీడీపీ జాతీ య క్రమశిక్షణ సంఘం సభ్యులుగా ఉన్నారు. గతంలో రెండు సార్లు నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌గానూ పని చేశారు. గురజాల నియోజక వర్గంలో బలమైన బీసీ నేతగా గుంటుపల్లి నాగేశ్వరరావు ఎదిగారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ క్రమంలోనే నరస రావుపేటలోని ఓ ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ మంగళవారం నాడు ఆయన ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న టీడీపీ నేతలు యరపతినేని శ్రీనివాసరావు, నరసరావుపేట టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద్‌బాబు.. గుంటుపల్లి మృతదేహాన్ని సందర్శించారు. ఆయన పార్థీవదేహాన్ని దాచేపల్లికి తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గుంటుపల్లి నాగేశ్వర రావు మృతితో పల్నాడు టీడీపీ శ్రేణులు విషాదంలో మునిగి పోయాయి. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని నేతలు అన్నారు.

# టీడీపీ నేత గుంటుపల్లి మృతికి చంద్రబాబు సంతాపం

### కుటుంబ సభ్యులకు ఫోనులో పరామర్శ



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత గుంటుపల్లి నాగేశ్వరరావు మృతిపట్ల పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. గురజాల నియోజకవర్గానికి చెందిన నాగేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురై మంగళవారం కన్నుమూశారు. ఆయన కుటుంబ సభ్యులతో చంద్రబాబు ఫోనులో మాట్లాడి పరామర్శించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పార్టీ పదవులతో పాటు, రాష్ట్ర స్థాయిలో కూడా పార్టీకి నాగేశ్వరరావు సేవలు అందించారని చంద్రబాబు అన్నారు. పార్టీ క్రమశిక్షణా సంఘం జాతీయ సభ్యులుగా పనిచేశారన్నారు. నాగేశ్వరరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# గుంటుపల్లి అకాల మృతి కలచివేసింది

### - అచ్చెన్నాయుడు



అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ సంఘ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు హఠాన్మరణం తనను ఎంతగానో కలచివేసిందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సంతాపం తెలిపారు. కార్యకర్తలందరూ క్రమశిక్షణతో ఉండాలన్న టీడీపీ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి బలంగా నాగేశ్వరరావు తీసుకెళ్లారన్నారు. అన్ని వర్గాల్లో టీడీపీ బలోపేతానికి ఆయన ఎనలేని కృషిని అందించారు. గతంలో రెండుసార్లు నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పనిచేశారు. గురజాల నియోజకవర్గంలో బలమైన బీసీ నేతగా గుంటుపల్లి నాగేశ్వరరావు ఎదిగారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఆత్మీయ నేతకు అశ్రునివాళి

### గుంటుపల్లి నాగేశ్వరరావు మృతికి టీడీపీ నేతల సంతాపం



అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,జాతీయ క్రమశిక్షణా సంఘం సభ్యుడు గుంటుపల్లి నాగేశ్వరరావు అకాల మృతి పట్ల తెలుగుదేశంపార్టీ నేతలు సంతాపం తెలిపారు. కేంద్ర కార్యాలయంలో చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ ఆవిర్భావం నుండి తుది శ్వాస విడిచే వరకు నాగేశ్వరరావు పార్టీ కోసం తపించారన్నారు. అదే సమయంలో బీసీ వర్గాల్లో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అలాంటి వ్యక్తి ఇక లేరని ఆలోచించడానికి కూడా కష్టంగా ఉందని శాసనమండలి మాజీ సభ్యుడు టీడీ జనార్థన్, శాసన మండలి మాజీఛైర్మన్ ఎంఏ షరీఫ్ పేర్కొన్నారు. నాగేశ్వరరావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, వడ్డెర సాధికార సమితి నాయకులు ఈశ్వర్, అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, హెచ్‌ఆర్డీ సభ్యులు ఎస్పీ సాహెబ్, ఆహ్వాన కమిటీ సభ్యుడు హసన్ బాష, మైనార్టీ సాధికార సమితి కన్వీనర్ బేగ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంతాపం తెలిపారు.

# గుంటుపల్లి మృతి బాధాకరం: లోకేష్



అమరావతి(చైతన్యరథం): టీడీపీ సీనియర్ నేత గుంటుపల్లి నాగేశ్వరరావు మృతి పట్ల పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంతాపం తెలియజేశారు. బీసీ నేతగా, టీడీపీ జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులుగా గుంటుపల్లి నాగేశ్వరరావు ఎనలేని సేవలందించారన్నారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జాతీయ క్రమశిక్షణా సంఘం ఉపాధ్యక్షుడు గుంటుపల్లి నాగేశ్వరరావు అకాల మరణం తీవ్రంగా కలచివేసిందని పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, పార్టీ బీసీ సాధికార సమితి ఛైర్మన్ కొల్లు రవీంద్ర అన్నారు. ఎల్లప్పుడూ ఆత్మీయంగా పలకరించే వ్యక్తి ఇక లేరు అనే వార్త ఆందోళనకు గురి చేసిందని ఒక ప్రకటనలో కొల్లు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి, సామాజిక వర్గాన్ని పార్టీకి చేరువ చేయడానికి గుంటుపల్లి చేసిన కృషి అనిర్వచనీయం. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం పని చేస్తూ, చివరిక్షణం వరకు కూడా పార్టీ కోసమే ఆలోచించే అరుదైన నాయకుడు గుంటుపల్లి నాగేశ్వరరావు. సామాజికంగా తమ వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తూనే, వారి అభ్యున్నతి కోసం చేసిన సేవలు చిరస్మరణీయం. అలాంటి క్రమశిక్షణ కలిగిన కార్యకర్త, నిబద్ధత కలిగిన నాయకుడిని కోల్పోవడం బాధాకరం. వారి కుటుంబానికి ఆ భగవంతుడు ఆత్మ స్థైర్యాన్ని కలిగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

# గుంటుపల్లి మృతిపై ఆలపాటి రాజా దిగ్భ్రాంతి



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జాతీయ క్రమశిక్షణా సంఘం ఉపాధ్యక్షులు గుంటుపల్లి నాగేశ్వరరావు అకాల మృతి పట్ల టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భావం నుండి తుది శ్వాస విడిచే వరకు పార్టీ కోసం తపించారని అన్నారు. అదే సమయంలో బీసీ వర్గాల్లో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని, అలాంటి వ్యక్తి ఇక లేరని ఆలోచించడానికి కూడా కష్టంగా ఉందని వ్యాఖ్యానించారు. నాగేశ్వరరావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆలపాటి రాజా ఆకాంక్షించారు.

### ఓటమి భయంతో వైసీపీ నేతల పిచ్చిమాటలు

# ప్రజాగళం సభలో జనప్రభంజనం: కన్నా

అమరావతి (చైతన్యరథం): ఓటమి భయంతో వైసీపీ నాయకు లు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నా రని టీడీపీ నాయకుడు, సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీ నారాయణ ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. బొప్పూడిలో జరిగిన ప్రజాగళం సభ జనప్రభంజనంతో చారిత్రాత్మ కమైన సభలా జరిగింది. బొప్పూడి సభకు 12 కిలోమీటర్ల దూరంలో నేను ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయానంటే.. సభకు ఎంత భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారనేది అర్థం చేసుకోవాలి. సభకు ఎటూ చూచినా 15 కిలోమీటర్లు ట్రాఫిక్ ఆగిపోయిన పరిస్థితి నెలకొంది. సభకు వచ్చిన ప్రజల్లో ఒక వంతు సభాప్రాంగణంలో ఉంటే, మూడు వంతులు సభ బయట ట్రాఫిక్‌లోనే ఉండిపోయారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేయడంలో, జనాన్ని కంట్రోల్ చేయడంలో పోలీస్ వ్యవస్థ తీవ్రంగా విఫలమయింది. పోలీసులు కావాలనే ట్రాఫిక్ సమస్యను సృష్టించారు. ఓటమి భయంతో వైసీపీ నాయకులు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కన్నా స్పష్టం చేశారు.

చైతన్యరథం

# మంగళగిరిని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతా

- మీలో ఒకడిగా ఉంటూ సేవలందిస్తా... ఆశీర్వదించండి
- తటస్థ ప్రముఖులతో వరుస భేటీల్లో నారా లోకేష్



తాడేపల్లి (చైతన్యరథం): మంగళగిరి నియోజక వర్గాన్ని రాష్ట్రం మొత్తమ్మీద అభివృద్ధిలో ముందుంచా లన్నదే తన ధ్యేయమని, రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజల మధ్యే ఉంటూ సేవలందిస్తానని టీడీపీ యువనేత నారా లోకేష్ అన్నారు. తాడేపల్లి పట్టణం లోని పలువురు తటస్థ ప్రముఖులతో యువనేత లోకేష్ మంగళవారం ఉదయం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తొలుత తాడేపల్లి 20వవార్డులో నివాసం ఉంటున్న నిర్మాణసామగ్రి వ్యాపారి మలిశెట్టి శ్రీనివాస రావు ఇంటికివెళ్లారు. వారి కుటుంబసభ్యులు యువ నేతకు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా శ్రీనివాసరావు వ్యాపారంలో తాము ఎదుర్కొం టున్న ఇబ్బందులను తెలియజేస్తూ...ఇసుక ధర అందు బాటులో లేకపోవడంతో అన్నిరకాల నిర్మాణాలు దెబ్బ తిన్నాయని తెలిపారు. మరోవైపు అమరావతి నిర్మాణ పనులు కూడా నిలిపివేయడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. లోకేష్ స్పం దిస్తూ... మరో రెండునెలల్లో ప్రజాప్రభుత్వం అధికారం లోకి వచ్చాక మెరుగైన ఇసుక పాలసీని తెచ్చి నిర్మాణ రంగానికి గతవైభవం చేకూరుస్తానని భరోసా ఇచ్చారు. తర్వాత తాడేపల్లి 18వ వార్డులో నివాసముం టున్న లారీ ట్రాన్స్‌పోర్టర్ ముత్తే శ్రీనివాసరావును కలుసుకు న్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు తమ కష్టాలను చెబుతూ... గత కొంతకాలంగా పన్నుపోటుతో రవాణా రంగం కుదేలైందని వాపోయారు. 200 రూపాయలు ఉండే గ్రీన్‌ట్యాక్స్‌ను 20రెట్లకు పైగా పెంచారని వాపో యారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... యువగళం పాదయాత్ర సందర్భంగా తనను ట్రాన్స్ పోర్టు రంగా నికి చెందిన పలువురు కలిశారని, యజ మానులుగా ఉన్న తాము డ్రైవర్లుగా మారిపోయామని చెప్పారన్నా రు. రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక అడ్డగో లు పన్నులను పునఃసమీక్షించి, దేశం మొత్తమ్మీద తక్కువ పన్నులు ఉండేలా చేసి ట్రాన్స్‌పోర్టు రంగాన్ని ఆదుకుంటామని చెప్పారు. చివరగా తాడేపల్లి 18వ వార్డుకే చెందిన మక్కపాటి ఉమాశంకర్ కుటుం బాన్ని కలుసుకున్నారు. బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్య లను ఉమాశంకర్ యువనేత దృష్టికి తెచ్చారు. లోకేష్ స్పందిస్తూ... చంద్రబాబు 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే దేశంలోనే మొట్టమొదటగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. గత టీడీపీ ప్రభు త్వం కార్పొరేషన్ ద్వారా 5ఏళ్లలో బ్రాహ్మణుల సంక్షే మానికి రూ.285 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రాహ్మణ కార్పొ రేషన్‌ని మరింత బలోపేతంచేసి, బ్రాహ్మణులని పేదరి కం నుండి బయటకు తీసుకురావడానికి కృషి చేస్తామ ని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించా లని కోరారు.







## అందరూ మంగళగిరి వైపు చూసేలా

# అభివృద్ధి చేస్తా!





- యువనేత లోకేష్ హామీ
- టీడీపీలోకి 130 కుటుంబాలు

అమరావతి(చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో ఘనవిజయం సాధించాక అంద రూ మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ అన్నారు. సంక్షే మం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ మంగళగిరిలో పేదరికం లేకుండా చేయ డమే తన ధ్యేయమని అన్నారు. మంగళ గిరిని రాష్ట్రంలోనే నెం.1గా తీర్చిదిద్దాలన్న యువనేత నారా లోకేష్ సంకల్పానికి నియోజకవర్గ వ్యాప్తంగా అనూహ్య స్పంద న లభిస్తోంది. యువనేత మాటలకు ఆకర్షి తులైన వివిధపార్టీల ప్రముఖులు టీడీపీలో చేరుతున్నారు. మంగళగిరి నియోజకవర్గం లో సుమారు 130 కుటుంబాలు నారా లోకేష్ సమక్షంలో మంగళవారం ఉండవల్లి లోని నివాసంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారందరికీ యువనేత పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఎర్రబాలెం గ్రామానికి చెందిన నల్లబోతుల సుబ్బారావు, చొప్పవరపు గోపి, బరిగల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు, ఇదే గ్రామానికి చెందిన షేక్ జిలానీ, షేక్ అబ్దుల్ రజాక్, షేక్ జహాం గీర్ బాషా ఆధ్వర్యంలో 30 మైనార్టీ కుటుంబాలు, కురగల్లు గ్రామానికి చెందిన తోట శివశంకరావు, తాడిబోయిన కామేశ్వరావు ఆధ్వర్యంలో 30 కుటుంబా లు, నిడమర్రు గ్రామానికి చెందిన మేడ రామయ్య ఆధ్వర్యంలో 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సంద ర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఎవరైనా ఎన్నికల్లో ఓడిపోతే మళ్లీ ఆ ప్రాంతంలో కనపడకుండా తిరుగుతుంటారు. 2019 లో నేను ఓడిపోయినప్పటి నుంచి మంగళ గిరిలో నియోజకవర్గంలోనే ఉండి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. దాదాపు 29 కార్యక్రమాలు నియోజకవర్గం లో అమలుచేస్తున్నాం. అధికారంలో లేకపోయినా నేను తీసుకువచ్చిన ఐటీ పరిశ్రమ ద్వారా 150 మందికి ఉద్యోగాలు వచ్చాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఇన్ని కార్యక్రమాలు చేస్తున్నాం. గత ఎన్నికల్లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను, ఈసారి 53వేల మెజార్టీతో గెలిపించి నన్ను శాసనసభకు పంపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా. 50 రోజులపాటు రోజుకు 2 గంటలు నా కోసం కేటాయించి గెలుపు ఆవశ్యకతపై ప్రచారం చేయాలని లోకేష్ కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య, తోట పార్థసారథి, ఆకుల జయసత్య తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# రాష్ట్రంలో మళ్లీ పాతతరం రాజకీయాలు రావాలి!



- ఎన్నికల తర్వాత అభివృద్ధిపైనే దృష్టి సారించాలి
- మంగళగిరి సమగ్రాభివృద్ధే నా లక్ష్యం
- ఏడాదిలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజి సదుపాయాలు కల్పిస్తా
- బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమంలో యువనేత

తాడేపల్లి (చైతన్యరథం): రాష్ట్రంలో మళ్లీ పాతతరం రాజకీయాలు రావాలని తాను కోరుకుంటున్నట్లు యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాడేపల్లిలోని అమరావతి ఐకాన్ అపార్ట్‌మెంట్ వాసులను యువనేత మంగళవారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ విత్ లోకేష్ కార్యక్రమం ద్వారా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... గతంలో చంద్రబాబు, కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య లాంటివారు ముఖ్యమంత్రులుగా వ్యవహరించినపుడు విమర్శలు కేవలం విధానపరంగా మాత్రమే ఉండేవని, వారు హుందాగా రాజకీయాలు చేశారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వ్యక్తిగత, విద్వేషపూరిత వ్యాఖ్యలతో ముఖాలు సైతం చూసుకోలేని పరిస్థితులు కల్పించారని, ఇది రాజకీయాల్లో వాంఛనీయం కాదన్నారు. విధ్వంసం, కక్ష సాధింపు, డబ్బుతోనే రాజకీయాలు సాధ్యం కావన్న విషయాన్ని జగన్ గమనించాలి, ఇతర రాష్ట్రాల్లో ధనిక పార్టీలు ఓడిపోయిన విషయం గుర్తించాలి. రాష్ట్రంలో పరిశ్రమలు రావాలంటే అందుకు తగ్గ ఎకోసిస్టమ్ అవసరం, హైదరాబాద్ ఐటీ హబ్‌గా మారడానికి చంద్రబాబు విజన్‌తో కల్పించిన వాతావరణమే కారణం. అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ ఏర్పాటువల్ల అక్కడ ప్రజల తలసరి ఆదాయం పెరిగింది. అలాగే చిత్తూరు జిల్లాలో సెల్ ఫోన్ తయారీ పరిశ్రమను అభివృద్ధి చేశారు. అభివృద్ధిలో అగ్రగామిగా ఉన్న సింగపూర్, అమెరికా, చైనా, యూరప్ దేశాలు కూడా అప్పులు చేస్తాయి, అలా తెచ్చిన డబ్బును వారు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించడంవల్ల సంపద వృద్ధిచెంది, తద్వారా పెద్దఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి ఆస్కారమేర్పడింది. తెచ్చిన అప్పులను సద్వినియోగం చేసుకోలేకపోతే శ్రీలంక లాంటి పరిస్థితులు దాపురిస్తాయి. రాష్ట్రవిభజన మనం కోరుకున్నది కాదు, ఆనాడు కట్టుబట్టలతో బయటకు వచ్చి ప్రయాణం ప్రారంభించాల్సి వచ్చింది. అయినప్పటికీ చంద్రబాబు రేయింబవళ్లు శ్రమించి తెలంగాణ, తమిళనాడు, కర్నాటకతో పోటీపడి పరిశ్రమలు తెచ్చి అభివృద్ధి సాధించారు. అన్నివిధాలా ఆలోచించాకే 5కోట్లమందిని ఒప్పించి అమరావతిని రాజధానిగా నిర్ణయించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో ఎక్కడా మూడు రాజధానులు లేవు. అవగాహన, అనుభవం లేని జగన్ మూడుముక్కలాటతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. అభివృద్ధి వికేంద్రీకరణ అంటే ఏమిటో చంద్రబాబు చేసి చూపించారు. జగన్ పాలనలో ఒక్క పరిశ్రమ రాలేదు. విశాఖలో మాత్రం 550 కోట్లతో విలాసవంతమైన ప్యాలెస్ కట్టుకున్నారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని - అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆగిపోయిన రాజధాని పనులు ప్రారంభిస్తామని లోకేష్ తెలిపారు.

## మంగళగిరి అభివృద్ధికి ప్రణాళికలు

మంగళగిరి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు నా వద్ద ఉన్నాయి, ఎమ్మెల్యేగా ఎన్నికైన ఏడాదిలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీరు, రోడ్లు, డ్రైనేజి, పార్కులు, హెల్త్ సెంటర్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని టీడీపీ యువనేత నారా లోకేష్ హామీ ఇచ్చారు. జగన్ మూడు రాజధానుల నిర్ణయం వల్ల తాడేపల్లి ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. కృష్ణానది చెంతనే ఉన్నా తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత పదేళ్లుగా ఈ ప్రాంతంలో ఎలాంటి మౌలిక సదుపాయాలు, అభివృద్ధి లేదు. భవిష్యత్‌లో తాడేపల్లి రూరల్ అభివృద్ధికి కృషిచేస్తాం. గత ఎన్నికల్లో నేను ఓడిపోయినా నియోజకవర్గాన్ని వదిలిపెట్టలేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ నియోజకవర్గంలో 29 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నా. చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం టాటా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నాం. వీవర్స్‌శాలను ఏర్పాటుచేసి వారికి అండగా నిలుస్తున్నాం. ప్రతిపక్షంలో ఉన్నా మంగళగిరిలో ఐటీ పరిశ్రమ తెచ్చి 150 మంది ఉద్యోగాలు కల్పించా. మంగళగిరిని ప్రపంచస్థాయి ఆభరణాల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దుతాం, నియోజకవర్గంలో 30వేల మందికి పైగా స్వర్ణకారులు ఉన్నారు. గోల్డ్ క్లస్టర్ ఏర్పాటుచేసి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తాం. జెమ్స్ అండ్ జ్యూయలరీ కేంద్రంగా మంగళగిరిని అభివృద్ధి చేస్తాం. చేనేతలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పిస్తాం. 2017-18లో తాడిపత్రి మున్సిపాలిటీ దేశంలోనే పరిశుభ్రమైన



పట్టణంగా అవార్డు పొందింది. అదే విధంగా మంగళగిరిని కూడా తయారు చేయాలన్నది నా లక్ష్యం. తాడేపల్లి, మంగళగిరి కార్పొరేషన్ ఏర్పాటుచేసి ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు, వారి కుట్రలను తిప్పికొడతాం. ఓడినచోటే గెలవాలన్న కసితో అయిదేళ్లుగా ప్రజల్లోనే ఉంటూ సేవలందిస్తున్నా. మంగళగిరి ప్రజలకు ఏ సమస్య తలెత్తినా ఒక్క మెసేజ్ తో స్పందిస్తా. సమస్య చెప్పిన వెంటనే 3గంటల్లో స్పందించాలని ఇప్పటికే గ్రామకమిటీ అధ్యక్షులకు ఆదేశాలిచ్చానని చెప్పారు. తనను, గుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని లోకేష్ కోరారు.

## చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

**- పెమ్మసాని**

గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందంటే అందుకు కారణం చంద్రబాబునాయుడే అన్నారు. ఏపీలో జగన్ పాలనలో అభివృద్ధి నిలిచిపోయింది. తిరిగి టీడీపీని గెలిపించు కోవడం ద్వారానే అభివృద్ధి సాధ్యం. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. హైదరాబాద్ లాంటి పట్టణంలో కేవలం 45శాతం మందే ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఆ పరిస్థితి ఇక్కడ రాకూడదు. ప్రతి వ్యక్తి తనని తాను లోకేష్ లా భావించి పనిచేయాలి. లోకేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి ఐకాన్ అపార్ట్ మెంట్ వాసులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తెస్తూ తాడేపల్లి పట్టణంలో తాగునీటి సమస్య తీర్చడంతో పాటు, డ్రెయిన్లు, శ్మశాన వాటిక ఏర్పాటుచేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం చెత్త పన్ను వసూలు చేస్తోంది కానీ.. చెత్తను సేకరించడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## జగన్ వచ్చాకే చంద్రబాబు విలువ తెలిసింది!

*యువనేత లోకేష్ ఎదుట ఓ ప్రొఫెసర్ మనోగతం*

"చిన్నకోడలు వచ్చాక పెద్దకోడలు విలువ తెలిసినట్లుగా జగన్ అధికారంలోకి వచ్చాక చంద్రబాబు విలువ తెలిసింది. గత అయిదేళ్లుగా రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు స్తంభించి అభివృద్ధి శూన్యంగా మారింది" అని ఒక పెద్దాయన యువనేత లోకేష్ ఎదుట తన మనోభావాన్ని వ్యక్తపరిచారు. తాడేపల్లి అమరావతి ఐకాన్ అపార్ట్‌మెంటు వాసులతో యువనేత మంగళవారం సమావేశమైనపుడు ఏవీవీ రాజు అనే ప్రొఫెసర్ మాట్లాడుతూ... చంద్రబాబు సీఎంగా ఉన్నపుడు చదువుకున్న పేద పిల్లలకు ఉద్యోగాలు లభించాయి, తద్వారా వారి జీవన ప్రమాణాలు పెరిగాయి. అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు 5రూపాయలకే భోజనం పెట్టి ఆకలితీర్చారు. గతంలో అమలైన మంచి పనులు కొనసాగించి ఉంటే నేడు రాష్ట్రంలో పరిస్థితులు ఇంత దయనీయంగా ఉండేవి కాదని అభిప్రాయపడ్డారు.మరో వక్త మాట్లాడుతూ... జగన్ వద్ద మజిల్ పవర్ తప్ప మైండ్ పవర్ లేదు, వాలంటీర్లు, డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని అనుకుంటున్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో మీరు అధికారంలోకి వచ్చాక మేకిన్ ఇండియా మాదిరి మేకిన్ ఆంధ్రా నినాదంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.





## అటవీ, కాలువ, కొండ, రైల్వేస్థలాల్లో

# నివాసితులకు శాశ్వత పట్టాలిస్తాం!

**పేదల ఇళ్లు కూల్చేసిన పెత్తందారులు జగన్, ఆర్కే! | తాడేపల్లి రచ్చబండ సభల్లో యువనేత నారా లోకేష్**



తాడేపల్లి (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో టీడీపీ నేతృత్వంలోని కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే తాడేపల్లి, ఉండవల్లి ప్రాంతాల్లో కాలువ, కొండ పోరంబోకు, అటవీ, ఇరిగేషన్, దేవాదాయ, రైల్వే భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారి ఇళ్లస్థలాలను రెగ్యులరైజ్ చేసి, గౌరవంగా బట్టలుపెట్టి మరీ పట్టాలిస్తామని యువనేత నారా లోకేష్ హామీ ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి అంజిరెడ్డి కాలనీలోని దళితవాడ, ముగ్గురోడ్డు, హొసన్నామందిరం ప్రాంతాల్లో మంగళవారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమాల్లో యువనేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... పట్టాల విషయంలో హామీ పత్రంపై సంతకం చేసి ఇస్తాను.. ఆళ్ల రామకృష్ణారెడ్డి కోర్టుకు వెళ్లి అడ్డుకుంటే చీపుర్లతో తిరగబడాలన్నారు. పేదరికం లేని మంగళగిరే నా లక్ష్యం. రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రెయిన్లు, కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీటి సౌకర్యం కల్పిస్తాం. 20వేల పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తాం. వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే. రైల్వే మంత్రి కూడా మనకు అనుకూలంగా ఉండేవారే వస్తారు. రైల్వే భూముల విషయంలో కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. తన ప్యాలస్ వద్ద పేదలు ఉండటానికి అర్హత లేదని ఇళ్లు కూల్చిన పెత్తందారుడు జగన్, వారి పార్టీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి కూడా అనేక గ్రామాల్లో పేదల ఇళ్లు కూల్చేశారు, ఇటువంటి వారు పేదల గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. అధికారంలోకి రాగానే మహిళల భద్రతకు చర్యలు తీసుకుంటాం, శాంతిభద్రతలను కాపాడతాం. ప్రతిపక్షంలో ఉండగానే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. రేపు అధికారంలోకి వస్తే ఇంకెన్ని పనులు చేస్తామో మీరే చూస్తారు. వచ్చే ఎన్నికల్లో 53వేల ఓట్ల భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### రాజకీయాల్లో లోకేష్ నూతన ఒరవడి

మంగళగిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాజకీయాల్లో నూతన ఒరవడి సృష్టించడానికి నారా లోకేష్ వచ్చార న్నారు. ప్రతి వార్డుకు ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించారు. అమరావతి కోసం 33వేల ఎకరాలు చంద్రబాబును నమ్మి రైతులు ఇచ్చారు. జగన్‌రెడ్డి వచ్చి మూడు ముక్కలాటతో ప్రజల జీవితాలను ముక్కలు, ముక్కలు చేశారు. యూ-1జోన్ పేరుతో 175 ఎకరాల ప్రజలను మోసగించారు. సొంత పార్టీ వారిని కూడా ఇబ్బంది పెట్టారు. లోకేష్‌ని గెలిపించడం ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయి. రచ్చబండ కార్యక్రమంలో స్థానికులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. కొండ, కాలువ, అటవీ, రైల్వే భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, కృష్ణానది పక్కనే ఉన్నా తాగునీటి సమస్య ఉందని చెప్పారు. అంజిరెడ్డి కాలనీ వాసులు విజయవాడ పట్టణంలోకి వెళ్లేందుకు కాలువ మీద వంతెన నిర్మించాలని కోరగా, అధికారంలోకి వచ్చాక నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ముగ్గురోడు రచ్చబండ కార్యక్రమం జరుగుతుండగా... మధ్యలో నమాజ్ వినిపించడంతో నారా లోకేష్ ఐదు నిమిషాల పాటు కార్యక్రమాన్ని నిలిపివేశారు. నమాజ్ అనంతరం కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించారు.



### ముఖ్యమంత్రి నివాసం ఉంటున్నా అభివృద్ధి శూన్యం

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నివాసం ఉంటున్నా తాడే పల్లి అభివృద్ధికి నోచుకోలేదు. 2019 ఎన్నికల్లో ఓడి పోయినప్పటికీ మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాను. చిరువ్యాపారులకు తోపుడుబండ్లు, కుట్టుమిషన్లు, పెళ్లికానుకలు అందించడంతో పాటు ఆరోగ్య కేంద్రం ద్వారా సేవలు అందించాం. మంత్రిగా పనిచేసే సమయంలో మంగళగిరిలో ఐటీ కంపెనీలు తీసుకువచ్చాం.
ప్రతిపక్షంలో ఉన్నా సొంత నిధులతో నియోజకవర్గంలో 29సంక్షేమ కార్య క్రమాలు అమలుచేస్తున్నా. ఆళ్ల రామకృష్ణారెడ్డిని రెండు సార్లు ఎమ్మెల్యే గెలిపించినా ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేయలేదు. ఉచిత ఇసుక విధానం రద్దుచేయడంతో 5 రెట్లు ధర పెరిగింది. భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారు. మరోవైపు కల్తీమద్యంతో పేదప్రజల ప్రాణాలు తీస్తున్నారు. ఇప్పుడు మంగళగిరికి కొత్తగా చెల్లెమ్మను తీసుకువచ్చి ఇబ్బంది పెడుతున్నారు. కరకట్ట కమల్ హాసన్.. షర్మిలపార్టీలోకి వెళ్లి మళ్లీ వైసీపీలోకి వచ్చారు. జగన్,ఆర్కే మధ్య ఏం డీల్ కుదిరింది? సీఎం నివసిస్తు న్న తాడేపల్లిలోనే అభివృద్ధి లేదు. ఇప్పటం, ఆత్మకూరు, తాడేపల్లిలో అనేక ఇళ్లు కూల్చారని దుయ్యబట్టారు.











## ▪ ఎప్పటికీ మీతోనే..

మంగళగిరిని అభివృద్ధిలో అగ్రగామి చేయాలన్నదే నా తపన, ధ్యేయం. నన్ను గెలిపిస్తే మీతోనే ఉంటా. మీమధ్యే ఉంటా. నియోజకవర్గ అభివృద్ధికి మీ అందరి సహకారంతో శాయశక్తులా కృషి చేస్తా. రాష్ట్రంలో మళ్లీ పాతతరం రాజకీయాలు రావాలన్నదే నా ఆశ, అభిమతం కూడా. జగన్‌రెడ్డి వచ్చాక -వ్యక్తిగత, విద్వేషపూరిత వ్యాఖ్యలతో ముఖాలు సైతం చూసుకోలేని పరిస్థితులు వచ్చాయి. ఇది రాజకీయాల్లో వాంఛనీయం కాదు.









# అయినవాళ్ల కోసం ఇష్టానుసారం ఖర్చుచేస్తున్న జగన్ ప్రభుత్వం

- జనవరిలో రెట్టింపైన రెవెన్యూ ఖర్చు
- వివరాలు తెలపకుండా రూ. 5 వేల కోట్ల అదనపు ఖర్చు
- ఏపీఎండీసీ నిధులు తీసుకునే హక్కు ముఖ్యమంత్రికి లేదు
- ఆర్థిక అరాచకాలపై ధ్వజమెత్తిన తెదేపా నేత విజయ్‌కుమార్



అమరావతి (చైతన్యరథం): జగన్‌రెడ్డి పాలన చివరి దశకు చేరుకుంటున్నా వివిధ మార్గాలలో విచ్చలవిడి అప్పులు చేస్తూ.. రెవెన్యూ వ్యయం పేరుతో వేలకు వేల కోట్లు ఇష్టానుసారం ఖర్చు చేస్తున్నారని, నెలకు రూ.5 వేల కోట్లు వుండే ప్రభుత్వ రెవెన్యూ ఖర్చు జనవరి నెలలో రూ.10 వేల కోట్లు ఎందుకు దాటిపోయిందని జగన్‌రెడ్డి ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయకుమార్ విరుచుకుపడ్డారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇతర ఖర్చులు.. వడ్డీలు, సబ్సిడీలు, పెన్షన్లు, జీతాలు, తదితరాలలో మార్పులేకపోయినా ఖర్చు ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. ప్రతినెలా చేసే అప్పులకంటే అదనంగా రూ.4వేల కోట్లు అప్పులు చేసి, నాలుగున్నర వేల కోట్ల రూపాయలకు పైగా అదనంగా ఎందుకు ఖర్చు చేసారన్నారు. రెవెన్యూ ఖర్చు అని చూపెడుతున్న ఖర్చులో పెట్టిన అసలు ఖర్చు ఏమిటి? ఏ కాంట్రాక్టర్లకు, ఏ కంపెనీలకు చెల్లింపులు చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వ ఖర్చు పెరిగిందంటే.. ఏదైనా ప్రాజెక్టుకో, కొత్తగా ఓ పెద్ద పథకమో ప్రారంభించి వుండాలి. కానీ ఇవేమీ లేకపోయినా, జనవరి మాసంలో ప్రభుత్వ రెవెన్యూ ఖర్చు ఒక్కసారిగా రెండింతలుగా పెరిగి పోయింది. సాధారణంగా నెలకు రూ.5వేల కోట్లు వుండే ప్రభుత్వ రెవెన్యూ ఖర్చు ఒక్కసారిగా 10 వేల కోట్లు దాటి పోయిందని విజయ్‌కుమార్ చెప్పారు.

2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలల్లో కొంచెం అటూఇటూగా ఒకేలా ఉన్న నెలవారీ రెవెన్యూ ఖర్చులు ఈ ఏడాది జనవరి మాసంలో మాత్రం అమాంతంగా రెండింతలు ఎందుకు పెరిగింది. జగన్‌రెడ్డి దీనిపై ప్రజలకు సమాధానం చెప్పాలని విజయకుమార్ డిమాండ్ చేశారు.

### దేనికి ఖర్చు చేశారో చెప్పాలి

వడ్డీ చెల్లింపులు,పెన్షన్లు, జీతభత్యాలపై చేసిన ఖర్చు సెప్టెంబర్, అక్టోబర్,నవంబర్,డిసెంబర్ మాసాల్లో నెలకు రూ.15,160 కోట్లకు మించలేదు. ఎన్నికలు వస్తున్నాయని తన అనుచరులకి, తన అస్మదీయ కంపెనీలకి, కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేసేసారు. అందుకోసమే కేవలం ఒక్క జనవరి మాసంలో రూ.8,484.84 కోట్లు అప్పులు చేసారు. కానీ, ఆర్.బి.ఐ నుంచి సేకరించిన సమాచారాన్ని బట్టి ఈ రూ.8484.84 కోట్లు అప్పులో కేవలం రూ.6,550 కోట్లు మాత్రమే అర్.బి.ఐ నుంచి తీసుకున్నట్లు తెలుస్తోంది. మిగతా రూ. 2300 కోట్లు ఏ కార్పొరేషన్ ద్వారా అప్పు తెచ్చి, ఎవరికి చెల్లింపులు చేసారు? ఎన్నికల ముంగిట్లో, కోడ్ వస్తుంటే., ఆదరాబాదరాగా ఇంత పెద్ద ఎత్తున చెల్లింపులు చేయాల్సిన అవసరం ఎందుకొచ్చింది? ఈ వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత లేదా? ప్రభుత్వం చేస్తున్న ఖర్చులన్నీ రెవెన్యు ఖర్చు అనే పద్దు కింద తోసేయడంపై కాగ్ లోతుగా పరిశీలించాలి. కాగ్ లెక్కల ప్రకారం 2023-24 సంవత్సరంలో జనవరి దాకా మొత్తం రూ.2,09,651 కోట్లు ఖర్చు చేస్తే.. అందులో రూ.85,623 కోట్లు రెవెన్యూ ఖర్చు చూపిస్తున్నారు. ఏఏ వాటి నిమిత్తం ఎంతెంత ఖర్చు చేశారో వివరాలు ఇవ్వకపోతే.. ఇక నెలవారీ ఖర్చు లెక్కలు ఇచ్చి ఏమి లాభం? ఒక్క నెలలో నాలుగున్నర వేల కోట్లు అదనంగా ఖర్చు పెట్టేస్తే, ఆ ఖర్చు వివరాలు ఇప్పట్లో బయటకు రాకపోతే కాగ్ లెక్కల వల్ల ఏమి ప్రయోజనం అని విజయకుమార్ ప్రశ్నించారు.

### ఏపీఎండీసీ నిధులను జగన్‌రెడ్డి ఎలా లాక్కుంటారు?

నాలుగైదు రోజుల క్రితం ఏపీఎండీసీ నుంచి బాండ్లు జారీ చేయించి, రూ.7000 కోట్లు అప్పు రూపంలో తెచ్చిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఎలా ఖర్చు చేస్తుంది. అర్.బి.ఐ ద్వారా అప్పులు తెస్తూనే, ఇప్పుడు ఏపీఎండీసీ బాండ్ల ద్వారా తెచ్చిన రూ.7000 కోట్ల నిధులు ఏమి చేయబోతుందో ఖర్చుల వివరాలు బయట పెట్టాలి. ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు నచ్చిన కంపెనీలకు చెల్లింపులు చేసేసుకుంటే...రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమిటి? ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలో... ప్రభుత్వ ఖర్చులపై ఈసీ నియంత్రణ విధించాలి. రూ.7000 కోట్లు రాష్ట్ర సొంత రాబడుల్లో భాగం కాదు. అది ఏపీఎండీసీ కార్పొరేషన్ నిధులు. ఒక కార్పొరేషన్ తాను బాండ్లు జారీ చేసి తెచ్చుకొన్న నిధులను ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాతా రాష్ట్ర ప్రభుత్వం లాక్కుని ఇష్టం వచ్చినట్లు ఎలా వాడుకొంటుంది? దీనిపై కాగ్ వెంటనే స్పందించాలి. ఎన్నికల కమిషన్ కూడా దీనిపై దృష్టి పెట్టాలని తెలుగుదేశం పార్టీ తరఫున విజయకుమార్ డిమాండ్ చేశారు.

## గత ఐదేళ్లలో నెల్లూరుకు ఏం చేశారు

*-నెల్లూరు సొంతూరనే సంగతి ఇంత కాలం గుర్తుకు రాలేదా*

*-విజయసాయిరెడ్డిపై మండిపడ్డ మాజీ మంత్రి నారాయణ*



నెల్లూరు: వైసీపీ రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు లోక్‌సభ అభ్యర్థి విజయసాయిరెడ్డిపై టీడీపీ నేత, మాజీ మంత్రి నారాయణ మండి పడ్డారు. మీడియాతో నారాయణ మాట్లాడుతూ... తనపై నెల్లూరు సిటీలో సోషల్ మీడియాలో జరు గుతున్న వ్యతిరేక ప్రచారం మొత్తం వైసీపీ నాయకుల కుట్రేనన్నారు. వైసీపీలో నెంబర్ 2 స్థానంలో ఉన్న విజయసాయిరెడ్డి గత ఐదేళ్లలో నెల్లూరుకు ఏంచేశారని ప్రశ్నించారు. నెల్లూరు సొంతూరనే విషయం విజయసాయికి ఇంత కాలం గుర్తుకు రాలేదా? అని ఎద్దేవాచేశారు.వైసీపీ నేతలు చెప్పే కల్లబొల్లి మాటలు, చేసే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మేపరిస్థితుల్లో లేరని నారాయణ అన్నారు. టీడీపీ హయాంలో రూ. 5,263 కోట్లతో తాము చేసిన అభివృద్ధి నెల్లూరు ప్రజలకు కనిపిస్తుందని చెప్పారు. చివరి దశలో ఉన్న పలు పనులను వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేక పోయిందని విమర్శించారు. మున్సి పాలిటీపై భారమంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

## షెడ్యూల్ తరువాత రెచ్చిపోతున్న వైసీపీ మూకలు

- *టీడీపీ కార్యకర్తలు, సానుభూతిపరులే లక్ష్యంగా దాడులు*
- *అడ్డుకోవాలని సీఈఓకు షరీఫ్ లేఖ*



అమరావతి (చైతన్యరథం): ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తరువాత టీడీపీ సానుభూతిపరులపై వైకాపా దాడులు పెచ్చరిల్లుతున్నాయని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసన మండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని నిలువరించేలా తగిన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ)కు షరీఫ్ లేఖ రాశారు. ప్రతిపక్ష నేతలు, సానుభూతిపరులపై దాడులు చేస్తున్న వారిని ఉక్కుపాదంతో అణచివేయకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం సాధ్యం కాదన్నారు. ప్రకాశం జిల్లా, గడికోటకు చెందిన మునియ్యను హత్య చేసిన ఘటనను షరీఫ్ లేఖలో ప్రస్తావించారు. మునియ్యపై స్థానిక వైసీపీ నాయకులు సోమవారం అతి దారుణంగా దాడిచేశారు. మునియ్య తెలుగు దేశం పార్టీ సానుభూతిపరుడనే కారణంతోనే దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన మునియ్యకు గిద్దలూరిలో ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించగా, కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మునియ్య మరణించారు. మునియ్య హత్యకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని షరీఫ్ కోరారు.

### మాచర్లలో పరిస్థితి దారుణం

పల్నాడు జిల్లా మాచర్లలో పరిస్థితి దారుణంగా ఉందని, తగు చర్యలు తీసుకోవాలంటూ సీఈఓకు షరీఫ్ మరో లేఖ రాశారు. ఈ నెల 16న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తరువాత తెదేపా సానుభూతిపరులపై వైకాపా దాడులు పెరిగిపోయాయి. మాచర్లలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఈ నెల 18 రాత్రి తెదేపా నాయకుడు వీర్ల సురేష్ కారును తగులబెట్టారు. చీదిగుమ్మల గ్రామంలో ఓ ఇంటిపై వైసీపీ జెండా ఎగురవేయలేదని ఆ కుటుంబ సభ్యులపై వైకాపా గూండాలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. కావున, దాడులకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసు కునేలా స్థానిక పోలీసులను ఆదేశించాలి. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని షరీఫ్ విజ్ఞప్తి చేశారు.

### జగన్ ఫోటో తొలగించాలి

ఏపీ ఫైబర్‌నెట్‌లో జగన్‌రెడ్డి ఫోటో ప్రసారం కావటంపై సీఈఓకు షరీఫ్ మరో లేఖలో ఫిర్యాదు చేశారు. కొన్ని నియోజకవర్గాల్లో జగన్‌తో పాటు మరో ఇద్దరి ఫోటోలు ఏపీ ఫైబర్‌నెట్ వెబ్‌సైట్‌లో దర్శనమిస్తున్నాయి. ఏపీ ఫైబర్ నెట్‌లో జగన్‌రెడ్డితో పాటు వైకాపా నాయకుల ఫోటోలు తక్షణమే తొలగించాలని షరీఫ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫైబర్ నెట్ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని సీఈఓను షరీఫ్ అభ్యర్థించారు.

### ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన

# వైసీపీ ఎమ్మెల్యేపై కేసు నమోదు

చిత్తూరు: ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై పలమనేరు వైసీపీ ఎమ్మెల్యే వెంకటేగౌడపై వీ కోట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయింది. ఎన్నికల నియమావళి అమలులో ఉండగా ఎమ్మెల్యే ఫోటోలు ఉన్న ప్యాడ్లను విద్యార్థులకు అందించి వాటితో విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడంపై ఎన్నికల కమిషన్ సీరియస్ అయ్యింది. ఇదే అంశాన్ని సోమవారం పలమనేరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో గమనించిన పరీక్షల పర్యవేక్షకులు పలమనేరు ఆర్డీవోకు నివేదిక అందించారు. ఏబీఎన్ - ఆంధ్రజ్యోతిలో కథనాలు రావడంతో స్పందించిన ఎన్నికల కమిషన్ చర్యలకు ఆదేశించింది.

ఈ మేరకు పలమనేరు అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో మనోజ్ రెడ్డి ఫిర్యాదు మేరకు వీకోట పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 75 / 2024 గా పలమనేరు వైసీపీ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేశారు.

మంగళవారం కూడా వీకోట బాలిక బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రం వద్ద ఎమ్మెల్యే చిత్రాలు ఉన్న ప్యాడ్లను అనుమతించాలంటూ పోలీసులు, డిప్యూటీ తాసిల్దార్ ఇతర రెవెన్యూ అధికారులతో వైసీపీ నేతలు వాగ్వాదానికి దిగారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నప్పటికీ అధికార పక్షం లెక్కచేయని పరిస్థితి. పరీక్ష కేంద్రం ముందు విద్యార్థులకు అసౌకర్యం కల్పిస్తూ అధికారులతో వైసీపీ వర్గీయులు దురుసుగా ప్రవర్తించారు. ఇదే విషయంపై ఎన్నికల కమిషన్ సీరియస్ కావడంతో పలమనేరు నియోజకవర్గంలోని ఎంఈఓలతో పాటు హెచ్‌ఎంలతో ప్రత్యేక వైర్లెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంత జరుగుతున్నా పోలీసులు మాత్రం పరీక్ష కేంద్రాల వద్ద హడావిడి చేస్తున్న వైసీపీ నేతలను వారించకుండా వదిలేయడం విమర్శలకు తావిచ్చింది.

### 16 మంది వాలంటీర్లపై వేటు

అమలాపురం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వైసీపీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లపై వేటు పడింది. మొసలపల్లి, ఇరుసుమండ, వాకలగరువు గ్రామాల్లో అధికార వైసీపీ తరఫున ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్లపై ఫిర్యాదులు రావటంతో, విచారణ జరిపించి 16 మంది వాలంటీర్లను సస్పెండ్ చేస్తూ ఎంపీడీవో ఉత్తర్వులు జారీ చేశారు.

### ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉద్యోగులపై ఈసీ వేటు

చిత్తూరు: ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఉద్యోగులపై ఎన్నికల కమిషన్ వేటు వేసింది. కుప్పం మండల టెక్నికల్ అసిస్టెంట్ మురుగేష్, చీకటిపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్‌ను అధికారులు విధుల నుంచి తొలగించారు. కుప్పం నియోజక వర్గంలో వైసీపీ తరుపున కండువా కప్పుకొని ప్రచారం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, అధికారుల సమావేశానికి వైసీపీ తరుపున హాజరైన మురుగేష్‌పై ఈసీ చర్యలు తీసుకుంది. సోమవారం కుప్పం నియోజకవర్గం గుడుపల్లి మండలంలో చీకటిపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ వైసీపీ కండువా కప్పుకొని ప్రచారం చేశారు. వెంకటేష్ ప్రచారం చేస్తున్న ఫోటోలు వైరల్ కావడంతోశాఖ పరమైన చర్యలకు ఆదేశాలు జారీ అయ్యాయి.

# 'ప్రజాగళం'లో భద్రతా వైఫల్యం పోలీసుల కుట్రే

- ఎన్నికల కోడ్ వచ్చినా మారని పోలీసుల తీరు
- ప్రధాని హాజరైన సభలో బ్లూబుక్ నిబంధనలు పాటించని అధికారులు
- బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి
- మండిపడ్డ టీడీపీ నేత దీపక్‌రెడ్డి

అమరావతి(చైతన్యరథం): ప్రధాని పాల్గొన్న ప్రజాగళం సభను భగ్నం చేసేందుకు పోలీసులను అడ్డు పెట్టుకుని రాష్ట్రంలోని జగన్‌రెడ్డి ప్రభుత్వం కుట్ర చేసిందని టీడీపీ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి మండిపడ్డారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద గత ఆదివారం టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడిగా నిర్వహించిన ప్రజాగళం సభలో రసాభాస సృష్టించి, విఫలం చేసేందుకు పోలీసు ఉన్నతాధికారులు ఒక పథకం ప్రకారం కుట్రపూరితంగా వ్యవహరించారని విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో దీపక్‌రెడ్డి మట్లాడుతూ ప్రజాగళం సభ భగ్నం చేసేందుకు అధికార వైసీపీ పన్నిన కుట్రలను వివరించారు.

### వైసీపీకి వాలంటీర్లుగా పోలీసులు

వాస్తవంగా 300 ఎకరాలలో అద్భుతంగా సభ నిర్వహణకు మూడు పార్టీలు ప్రణాళిక రూపొందించుకున్నాయి. ఇటువంటి సభలు మాకేమీ కొత్తకాదు. ఏర్పాట్లన్నీ చాలా పకడ్బందీగా చేశాం. కానీ దాదాపు 10 కి.మీ.ల పైన రోడ్డుపై ట్రాఫిక్‌జామ్ అయింది. పోలీసులను వైసీపీ వాళ్లు వాడుకుని సభకు ప్రజలను రానీయకుండా అనేక చోట్ల చెక్‌పోస్టులను పెట్టి అడ్డంకులు కలిగించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా, ప్రధాన మంత్రి హాజరైన సభ విషయంలో కూడా ఈ విధంగా వైసీపీవారు ధైర్యం చేశారు అంటే.. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకుని ఏ స్థాయిలో అరాచకాలు చేసి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. గతంలో టీడీపీ అధినేత చంద్రబాబుపై రాళ్లదాడి చేయడం, లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడం, పవన్ కళ్యాణ్‌పైన నిర్బంధం విధించటం, అన్యాయం జరిగిందని ఎవరైనా ఫిర్యాదు ఇస్తే, ఫిర్యాదు ఇచ్చిన వారిపైనే కేసులు పెట్టడం వంటి సంఘటనలు ఈ 5 సంవత్సరాలలో అనేకసార్లు మనం చూశాము. వైసీపీ నాయకులకు బౌన్సర్లలాగా, వైసీపీ పార్టీకి వాలంటీర్లలాగా పోలీసులను ఉపయోగించుకుంటున్నారని దీపక్‌రెడ్డి విమర్శించారు.

### ఉద్దేశపూర్వకంగానే..

ప్రజాగళం సభలో ప్రధాన మంత్రి లేచివచ్చి అక్కడ సెక్యూరిటీ ప్రాబ్లం ఉంది... లైటింగ్ టవర్లపైకి ఎక్కిన ప్రజలను కిందకు దించండని చెప్పినా కూడా పట్టించుకున్న పరిస్థితి లేదు. ప్రధాన మంత్రి ప్రోటోకాల్‌ను బ్రేక్ చేసి వేరే వక్త మాట్లాడుతుండగా మైక్ దగ్గరకు వచ్చి.. లైటింగ్ టవర్లు ఎక్కిన వారికి కిందకు దిగాలని కోరారంటే.. పోలీసులు వెళ్లి వారిని అడ్డుకోవాలని చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందంటే ఏపీ రాష్ట్ర పోలీసులకు సిగ్గుచేటు కాదా? ప్రజాగళం ఉమ్మడి సభను ఫెయిల్ చేసేందుకు పోలీసులు సర్వ ప్రయత్నాలు చేశారు. మైక్ సిస్టమ్ ఏర్పాటుచేసిన ప్రాంతం చుట్టూ బారికేడ్లు నిర్మించి, అక్కడకు ఎవరూ వెళ్లకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశాము. తోపులాట జరుగుతున్నప్పుడు మైక్ సిస్టమ్ ఏర్పాటు చేసిన ఎన్‌క్లోజర్ దగ్గరకు రక్షణగా వెళ్లేందుకు ప్రయత్నించిన మా వాలంటీర్లను అటువెళ్లనీయకుండా పోలీసులు ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నారు. అదే సమయంలో జనాన్ని నియంత్రించేందుకు పోలీసులు కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా చోద్యం చూశారు. మా వాలంటీర్లను అడ్డుకున్నారు..సరే.పోలీసులైనా ఎందుకు



బాధ్యత తీసుకోలేదు? దీంతో తొక్కిసలాటలో జనం మైక్ సిస్టంపై పడటంతో అది పనిచేయలేదు. మైక్ సిస్టం పని చేయకుండా పోవడం వెనుక పోలీసుల కుట్ర ఉందనేందుకు ఇంతకుమించిన ఆధారం ఏముంటుంది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా.. గత 5 సంవత్సరాలలో ఏవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి లేకుండా వెనక్కి పోయిందో, ఏ విధంగా పాలన అరాచకంగా ఉందో, ఏ విధంగా మైక్‌ఫెయిల్ అయిందో, ఆ విధంగానే ఏపీలో కూడా ప్రభుత్వం ఫెయిల్ అయిందని చెప్పటం గమనార్హం అని దీపక్‌రెడ్డి గుర్తు చేశారు.

### తక్షణమే చర్యలు తీసుకోవాలి

ప్రధానమంత్రి స్థాయి వ్యక్తి వచ్చినప్పుడు ఏమేమి చర్యలు తీసుకోవాలో బ్లూబుక్‌లో నిబంధనలు స్పష్టంగా ఉంటాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీ కూడా పర్యవేక్షించాల్సి ఉంటుంది. ప్రధాన మంత్రి వచ్చినప్పుడు అనుసరించాల్సిన ప్రోటోకాల్ స్పష్టంగా ఉంటే.. పోలీసులు దానిని ఉల్లంఘించారు. ఇలాగే గతంలో పంజాబ్‌లో ప్రధాన మంత్రి టూర్‌లో భద్రతా వైఫల్యానికి సంబంధించి, అక్కడ ఉన్న అధికారులను సస్పెండ్ చేశారు. అదే విధంగా ప్రస్తుత సభలో భద్రతా వైఫల్యానికి బాధ్యులైన అధికారుల మీద తక్షణమే చర్యలు తీసుకోవాలి. కారకులను సస్పెండ్ చేయాలని టీడీపీ తరఫున దీపక్‌రెడ్డి డిమాండ్ చేశారు.

### నిర్వహణ కమిటీ సభ్యులనూ కదలనీయలేదు

నేను మీడియా కమిటీలో ఒక ప్రధాన ఆర్గనైజర్‌గా ఉన్నాను. నా సహచరులు, మేము అనేక ముఖ్య కమిటీలలో సభ్యులుగా ఉన్నాము. అయినప్పటికీ ప్రధాని స్టేజిపైకి రాగానే మమ్మల్నందరినీ కూడా ఎక్కడికక్కడ ఆపేశారు. బౌన్సర్లలాగా మమ్మల్ని వెనక్కి నెట్టేశారు. అంటే నిర్వహణ బాధ్యతలు చూసే వారిని వారినికూడా కదలనీయకుండాచేసి సభను విఫలం చేయటమే పోలీసుల ఉద్దేశమా? ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా పోలీసు శాఖకు చెందిన కొంతమంది గత 5 సంవత్సరాలుగా చేసిన విధంగానే ఇంకా చేయడం సిగ్గుచేటు. మూడు పార్టీల తరఫున దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఖచ్చితంగా దీనిని వదిలిపెట్టేది లేదు. ఈ సంఘటనకు సంబంధించిన పల్నాడు ఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు, డీజీపీ, ఇంకా ఎవరెవరు ఈ సంఘటనలకు బాధ్యులో వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయబోతున్నాం. డీవోపీటీకి, యూపీపీఎస్సీకి, కేంద్ర హోంశాఖకు కూడా ఫిర్యాదు చేస్తాం. బాధ్యులైన అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలి. వారిని సస్పెండ్ చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. తద్వారా రాబోయే ఎన్నికల నిర్వహణపై ప్రజలకు నమ్మకం కలిగించాలని ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం. జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన సిద్ధం సభల్లో ఏ ఒక్క దానికికూడా మా ఉమ్మడి సభకు వచ్చిన జనంలో సగం మంది కూడా రాలేదని దీపక్‌రెడ్డి స్పష్టం చేశారు.

---

## భద్రత కోసం హెలికాప్టర్‌లో తిరిగే ముఖ్యమంత్రి

# బస్సుయాత్ర ఎలా చేస్తారు

- జగన్‌రెడ్డికి ముప్పు ఉందని చెప్పిన డీజీపీ ఎలా అనుమతిస్తారు?
- నిలదీసిన టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి
- ఐదేళ్లలో తొలిసారిగా జనంలోకి వస్తున్న జగన్‌కు స్వాగతం అంటూ వ్యంగ్యం
- పరదాలు కట్టుకుని బస్సుయాత్ర చేస్తారా అంటూ ఎద్దేవా

అమరావతి (చైతన్యరథం): ఐదేళ్లుగా జనంలోకి రాని జగన్‌రెడ్డి ఎన్నికల ముంగిట బస్సు యాత్ర పేరుతో బయటకు ప్రజల్లోకి రావటాన్ని తెలుగుదేశం పార్టీ స్వాగతిస్తుందంటూ పార్టీ అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి వ్యంగ్యం ప్రదర్శించారు. ఇంత వరకు జనాల్లో తిరగని సీఎం జగన్‌రెడ్డి... ఇప్పుడు బస్సులో వచ్చినా హెలికాప్టర్‌లో వచ్చినా ప్రజల్లో పెద్దగా స్పందన ఉండదన్నారు. జగన్‌రెడ్డికి, ఆయన కుటుంబానికి ముప్పు ఉంది కాబట్టి ఎస్పీజీ లాంటి బలగాలతో భద్రత పెంచుతున్నామని ఇంతకు ముందు చెప్పిన డీజీపీ ఇప్పుడు బస్సుయాత్రకు ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు.అంటే సీఎం భద్రతపై డీజీపీ అబద్ధాలు చెప్పారా? ఆఖరికి 5 కి.మీ. దూరానికి కూడా ప్రజల సొమ్ముతో హెలికాప్టర్‌లో పోయిన ఘనుడు జగన్ రెడ్డి. అంతే కాకుండా హెలికాప్టర్ దిగిన చోటు నుంచి మీటింగ్ ప్రదేశానికి వెళ్లే



మార్గంలో బారికేడ్లు పెడతారు, చెట్లు కొట్టేస్తారు, అంతే కాకుండా జగన్ కనపడకుండా పరదాలు కూడా కడతారు. ఇప్పుడు కూడా పరదాలు కట్టుకుని బస్సు యాత్ర చేస్తారా అని ఆనం ఎద్దేవా చేశారు.

### బస్సుయాత్రతో ఎన్ని ఇబ్బందులు పడాలో..

గడిచిన అయిదేళ్లుగా జగన్ పాదం మోపిన ప్రతి చోట ప్రజలు పడరాని పాట్లు పడ్డారు. జగన్‌రెడ్డి బయటకు వస్తున్నారంటే ప్రజలు బెంబేలెత్తిపోయారు. జగన్ పర్యటన అంటే.. కొద్దిరోజులు ముందే షాపులు మూసేయడం, బారికేడ్లు పాతి జనం రాకపోకలు అడ్డుకోవడం, ప్రతిపక్ష నేతలను గృహనిర్బంధం చెయ్యడం, ప్రధాన రహదారులపై అవసరం లేకున్నా రోడ్లకి ఇరు వైపులా దశాబ్దాలుగా ఉన్న పచ్చని చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికి వెయ్యడం మామూలైపోయింది. ఇప్పుడు జగన్‌రెడ్డి చేస్తున్న బస్సు యాత్రకు జనం ఇంకెంతగా ఇబ్బందులకు గురవుతారో చూడాలి. బస్సు యాత్రలో బార్‌కేడ్లు పెట్టం, పరదాలు కట్టం, చెట్లు కొట్టం అని జగన్‌రెడ్డి, సజ్జల రెడ్డి హామీ ఇస్తారా అని ఆనం నిలదీశారు

### ఘోర ఓటమి ఖాయం

రానున్న ఎన్నికల్లో మరోసారి ప్రజలను మధ్యపెట్టి గెలిచి జనాన్ని వెర్రి వాళ్ళను చేద్దామనుకొంటున్న జగన్‌రెడ్డే వెర్రివాడిగా మిగిలిపోక తప్పదు. జగన్‌ని మరోసారి భరించలేమని, ఈ పీడ ఎప్పుడు విరగడ అవుతుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. జగన్‌రెడ్డి తలకిందులుగా తపస్సు చేసినా ఘోర ఓటమి తప్పదు. అన్ని రంగాలను, అన్ని వర్గాలను జగన్‌రెడ్డి సమస్యల వలయంలోకి నెట్టారు. జగన్ ఎన్ని సిద్ధం సభలు పెట్టినా, సిద్ధం సభల్లో ఎన్ని అబద్ధాలు చెప్పినా,ప్రతిపక్షాలపై, నచ్చని మీడియా వ్యవస్థల పై ఎంత విషం కక్కినా ప్రజలు మరోసారి అధికారం ఇచ్చి వారి జీవితాలను నాశనం చేసుకోవడానికి మాత్రం సిద్ధంగా లేరని ఆనం స్పష్టం చేశారు.

### ముందు క్షమాపణ చెప్పాలి

ఇన్నాళ్లు పోలీసులతో అబద్ధాలు చెప్పించినందుకు, బారికేడ్లు పెట్టి, పరదాలు కట్టి ప్రజలను ఇబ్బందుకు గురి చేసినందుకు, పచ్చని చెట్లు కొట్టేసి పర్యావరణాన్ని నాశనం చేసినందుకు ప్రజలకు క్షమాపణలు చెప్పి ఆ తరువాత జగన్‌రెడ్డి బస్సు యాత్ర మొదలుపెట్టాలి. బస్సు యాత్ర కాదు జగన్ రెడ్డి సొంత సామాజిక యాత్ర అని పేరు పెట్టుకుంటే బాగుంటుంది. జగన్‌రెడ్డి భ్రష్టపాలనపై రగులుతున్న ప్రజల చేతుల్లో నీ బస్సు కాలటం ఖాయమని ఆనం హెచ్చరించారు.

---

## పిఠాపురంలో లక్ష మెజారిటీతో గెలుస్తా

- కాకినాడ ఎంపీ అభ్యర్థిగా ఉదయ్
- మోదీ, అమిత్‌షా చెబితే ఎంపీగా పోటీపై ఆలోచిస్తా
- జనసేనాని పవన్ స్పష్టీకరణ



అమరావతి: పిఠాపురంలో కులాల ఐక్యత మొదలైందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఆ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు.. పవన్ సమక్షంలో మంగళవారం జనసేనలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "నా గెలుపు కోసం మాత్రమే పిఠాపురం నుంచి పోటీ చేయట్లేదు. గాజువాక, భీమవరంతో పాటు పిఠాపురం కూడా నాకు ముఖ్యమే. ఇక్కడి నుంచే పోటీ చేయాలని ఎక్కువగా విజ్ఞప్తులు వచ్చాయి. నన్ను అసెంబ్లీకి పంపిస్తామనే హామీ చాలా మంది ఇచ్చారు. ఇకపై పిఠాపురాన్ని నా స్వస్థలం చేసుకుంటా. ఇక్కడి నుంచే రాష్ట్ర భవిష్యత్తు మార్చేందుకు ప్రయత్నిస్తానని పవన్ స్పష్టం చేశారు.

### లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తా..

పిఠాపురాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గం చేద్దాం. ఒక ఎమ్మెల్యే తలచుకుంటే ఎంత అభివృద్ధి చేయొచ్చో అంత చేసి చూపిస్తా. నియోజకవర్గంలో విద్యా, వైద్య, ఉపాధి అవకాశాలు పెంచుతాం. పిఠాపురంలో రైతును కన్నీరు పెట్టనివ్వను. కేంద్ర నాయకత్వం నన్ను ఎంపీ, ఎమ్మెల్యేగా పోటీ చేయమని అడిగింది.కానీ, ఎమ్మెల్యేగా పోటి చేయడమే నాకిష్టం. తొలుత రాష్ట్రం కోసం పని చేసి తర్వాత దేశం కోసం చేద్దాం. 2009లో పిఠాపురం నుంచి ప్రజారాజ్యం తరఫున వంగా గీత గెలిచారు. ఆమె వైకాపాను వీడి జనసేనలోకి రావాలి. రూ. వందల కోట్లు ఖర్చు పెట్టి నన్ను ఓడించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.. పిఠాపురంలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తా. వ్యవస్థపై కోపంతో ఎవరూ నోటాకు ఓటు వేయొద్దు" అని విజ్ఞప్తి చేశారు.

### కాకినాడ ఎంపీ అభ్యర్థిగా ఉదయ్

టీడీపీ, భాజపాతో పొత్తులో భాగంగా జనసేనకు రెండు పార్లమెంట్, 21 అసెంబ్లీ నియోజకవర్గాలు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాకినాడ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసే అభ్యర్థిని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్రకార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గ నేతలతో పవన్ సమావేశమయ్యారు. కాకినాడ ఎంపీ అభ్యర్థిగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పోటీ చేస్తారని ప్రకటించారు. ఉదయ్ తన కోసం ఎంతో త్యాగం చేశారని, భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. నన్ను ఎంపీగా పోటీ చేయమని ప్రధాని మోదీ, అమిత్ షా చెబితే ఆలోచిస్తా. అప్పుడు పిఠాపురం నుంచి ఉదయ్, కాకినాడ ఎంపీగా నేను పోటీ చేస్తాం అని పవన్ తెలిపారు.

చైతన్యరథం

## టూకీగా..

### సివిల్స్ ప్రిలిమ్స్ తేదీ మార్చిన యూపీఎస్సీ

న్యూఢిల్లీ: ఈ ఏడాది సివిల్స్, ఫారెస్ట్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పరీక్షలు మే 26న జరగాల్సి ఉండగా, యూపీఎస్సీ ఆ పరీక్షలను రీ షెడ్యూల్ చేసింది. ఆ పరీక్షలను జూన్ 16న నిర్వహిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. లోక్‌సభ ఎన్నికల కారణంగానే ప్రిలిమ్స్ తేదీ మార్చినట్లు యూపీఎస్సీ వెల్లడించింది. సివిల్స్ ప్రిలిమ్స్, ఫారెస్ట్ సర్వీసెస్ ఉద్యోగ నియామకాల కోసం యూపీఎస్సీ గతంలో విడివిడిగా నోటిఫికేషన్లు జారీ చేసింది. సివిల్స్ లో 1,056 ఉద్యోగాలు, ఫారెస్ట్ విభాగంలో 150 పోస్టుల భర్తీ చేయనున్నారు. వీటికి దరఖాస్తు చేసుకునే గడువు మార్చి 6తో ముగిసింది.

### సీఏఏపై స్టేకు సుప్రీం నిరాకరణ

న్యూఢిల్లీ: కేంద్రం ఇటీవల అమల్లోకి తెచ్చిన సీఏఏ (పౌరసత్వ సవరణ చట్టం)పై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. సీఏఏను వ్యతిరేకిస్తూ పెద్ద సంఖ్యలో సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. సీఏఏ అమలుపై స్టే ఇవ్వాలంటూ 230 పిటిషన్లు దాఖలు కాగా, సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లను సీజేఐ చంద్రచూడ్, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ జేబీ పార్దీవాలాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. సీఏఏ అమలుపై స్టే ఇచ్చేందుకు సీజేఐ బెంచ్ నిరాకరించింది. ఈ క్రమంలో, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. సీఏఏ వద్దంటూ దాఖలైన పిటిషన్లపై వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అందుకు మూడు వారాల గడువు విధించింది. అనంతరం, తదుపరి విచారణను ఏప్రిల్ 9కి వాయిదా వేసింది. కేంద్రం ఏప్రిల్ 8వ తేదీ నాటికి వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది.

### భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలను మూటకట్టుకున్నాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 736 పాయింట్లు నష్టపోయి 72,012కి పడిపోయింది. నిఫ్టీ 238 పాయింట్లు కోల్పోయి 21,817 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్ ప్రారంభమైనప్పటి నుంచి సూచీలు నష్టాల్లోనే కొనసాగాయి. అన్ని సూచీలు నష్టపోయాయి. కీలక వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ ఈ వారంలో నిర్ణయం తీసుకోనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపారు.

### జగన్ ఫొటోలు ఎందుకు తొలగించట్లేదు: నిమ్మగడ్డ

అమరావతి: ఏపీలో ఎన్నికల నిబంధనలు అమలు కావడం లేదని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ (సీఎఫ్‌డీ) కార్యదర్శి, మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రశ్నించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడలో జాతీయ రహదారుని ఆనుకుని ఉన్న ప్రాంతంలో ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిల భారీ కటౌట్ తొలగించకపోవటంపై ఆయన మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... జొన్నాడలో చెక్ పోస్ట్‌కి సమీపంలో ఉన్న వైసీపీ భారీ కటౌట్‌ను అధికారులు ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తున్న సంఘటనలను పౌర సంఘాలు, ప్రజాస్వామ్య వాదులు తీవ్రంగా నిరసిస్తున్నారని.. ఇది సిగ్గుపడాల్సిన విషయమన్నారు. రేషన్ వాహనాలపై ముఖ్యమంత్రి ఫొటోలు ఎక్కడ కూడా తొలగించట్లేదని ఫిర్యాదులు రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్నాయని చెప్పారు. ధ్రువీకరణ పత్రాల మీద ముఖ్యమంత్రి పేరు కొనసాగడం శోచనీయమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా రాష్ట్రంలో ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరుగుతోందన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి, జిల్లా అధికారులు స్వతంత్రంగా ధైర్యంగా ఎన్నికల నియమావళి అమలుచేయాలని చెప్పారు. ఇప్పటికైనా ఎన్నికల నియమావళిని అమలు చేయకపోతే అధికారులు చరిత్రహీనులుగా మిగిలిపోతారని రమేష్ కుమార్ అన్నారు.

# బే ఏరియాలో 'తెలుగుదేశం-జనసేన- బీజేపీ'ఎన్నారైల సమావేశం!





- ఎన్నికల ప్రక్రియలో ప్రవాసాంధ్రులు భాగస్వామ్యం కావాలని తీర్మానం
- నియంతలాంటి జగన్ దిగిపోతేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని వెల్లడి

అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియాలో స్థిరపడిన ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి చెందిన ప్రవాసాంధ్రులు ఆదివారం సాయంత్రం మే 13న జరగబోయే ఎన్నికల సంబంధించిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వందమందికిపైగా ప్రముఖులు పాల్గొని కీలక చర్చలు జరిపారు. రాబోయే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకుని రావలసిన ఆవశ్యకత గురించి చర్చించారు. గత ఐదేళ్లుగా ఆంధ్రప్రదేశ్ జరుగుతున్న అరాచక పాలనపై పలువురు ఎన్నారైలు ఆందోళన వ్యక్తం చేసారు. 2014లో మాదిరి కూటమి బంపర్ మెజారిటీ సాధించడం ఖాయం అంటూ కొంతమంది ఎన్నారైలు తమ అభిప్రాయాలు తెలిపారు. కొంత మంది ప్రముఖులు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లో సామాన్య ప్రజల సెన్సిటివ్ డేటాను వాలంటీర్ల ద్వారా సేకరించి ఆ డేటాని తప్పుదారి పట్టించేలా చెస్తున్నారు అని, ఎదురు తిరిగి మాట్లాడితే నియంతాలా మారి అధికారం బలంతో వేధిస్తున్నారు అన్నారు. ఇటువంటి పాలనని ఇంటికి పంపించకపోతే మనం సొంత రాష్ట్రానికి కూడా వెళ్లలేని పరిస్థితులు తీసుకొచ్చే ప్రమాధం ఉందన్నారు. నియంత లాంటి జగన్ ను ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఇప్పటికే రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి పోయిందని, ఇంకోసారి ఈ ప్రభుత్వం వస్తే మనం పూర్తిగా ఆంధ్రప్రదేశ్ ని మర్చిపోవచ్చు అంటూ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చేసింది కాబట్టి మనం అందరం ఇంకా బలంగా పని చేయాల్సిన సమయం



ఆసన్నమైంది అని, మన వంతు ఆర్థిక సహాయాన్ని తెలుగుదేశం - జనసేన కూటమికి అందించడంతో పాటు గ్రౌండ్‌లో కూటమి అభ్యర్థులకి ప్రచారం చేయాలి అని, అందుకు కావలసిన ఆర్థికమైన నిధులు మనమే సమకూర్చుకుందాం అని తీర్మానించుకున్నట్టు పలువురు ఎన్నారైలు తెలియజేసారు. ఈ సమావేశంలో తణుకు తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి అరిమిల్లి రాధాకృష్ణ, నందిగామ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య మరియు జనసేన నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ జూమ్ కాల్‌లో పాల్గొని తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. జన సైనికులు నిరాశకి ఎక్కడ తావివ్వకుండా పొత్తు ధర్మం పాటించి 175 నియోజకవర్గాల్లో బయటకి వచ్చి తెలుగుదేశం కార్యకర్తలతో కలిసి పనిచేసి అఖండ మెజారిటీ దిశగా పని చేయాలని జనసేన నాయకులు బొలిశెట్టి సత్య పిలుపు ఇవ్వగా ఒక్కసారిగా ఆడిటోరియం కరతాళధ్వనులతో మారుమ్రోగింది. ఈ సమావేశంలో తెలుగుదేశంకి చెందిన ఎన్నారై సభ్యులు జయరాం కోమటి, వెంకట్ కోగంటి, భక్త బల్ల, శ్రీనివాస్ దేవల్ల, ఎంవి రావు, నరహరి మర్నేని, హరి బాబు బొప్పుడి, సందీప్ ఇంటూరి, సత్య పోలవరపు, జనసేనకి చెందిన వేణు అనుగంటి, తులసీరాం రావూరి, రామ్ చుందూరి, శ్రీనివాస్ చిమట, రెడ్డయ్య ప్రత్తిపాటి, అనిల్ అరిగే, సునీల్ పసుపులేటి, దుర్గ పెద్దిరెడ్డి, శంకర్ అదాబా, చంద్ర పట్టివాదు, సత్య పుట్ట, నారాయణ మట్టిగంట, రమేష్ రాగినేని, కిషోర్ కుమార్, నిరంజన్, రమణ అనుగంటి మరియు తెలుగుదేశం-జనసేన- బీజేపీ పార్టీల అభిమానులు పాల్గొన్నారు.







# టీడీపీ జాతీయ అధికార ప్రతినిధిగా పోలంరెడ్డి దినేష్‌రెడ్డి

– పార్టీ కార్యవర్గంలో మరికొన్ని నియామకాలు

అమరావతి: టీడీపీ కార్యవర్గంలోకి కొత్తగా మరి కొందరు నేతలను నియమించారు. నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గానికి చెందిన పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా నియమించారు. విశాఖ పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శిగా పాలమరశెట్టి శ్రీనివాసరావును నియమించారు. అదేవిధంగా చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన సీఆర్ రాజన్‌ను చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడుగా, అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గానికి చెందిన సుగవాసీ ప్రసాద్‌ను రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రధాని సభలో భద్రతావైఫల్యమా?

**– పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**– టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ డిమాండ్**

అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం -జనసేన -బీజేపీ కూటమి గత ఆదివారం బొప్పూడిలో నిర్వహించిన ప్రజాగళం సభను భగ్నం చేయడానికి వైసీపీ కుట్ర చేసిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. ప్రధాని పాల్గొన్న సభలో భద్రతా వైఫల్యం క్షమించరాని నేరమన్నారు. ఇందుకు కారకులపైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుట్రలో డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, పల్నాడు ఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి ప్రధాన పాత్ర వహించగా, ప్రధాని సభ పర్యవేక్షణకు నియమించిన నలుగురు ఎస్పీలు జగన్‌రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారు కావడం కుట్రలో భాగమేనన్నారు. చాలా పగడ్బందీగా ముఖ్యమంత్రి స్థాయిలో సజ్జల రామకృష్ణారెడ్డి సారథ్యంలో ఈ కుట్ర జరిగినట్టు విదితమవుతోందని ఆయన ఆరోపించారు. ఒక పథకం ప్రకారం వివిఐపి గ్యాలరీకి కొంతమంది వైసీపీకార్యకర్తలు పసుపుకండువాలు మెడలో వేసుకుని పాసులు లేకుండా అక్రమంగా జొరబడి కుర్చీలు విసిరి వేస్తూ వాటర్ బాటిల్ విసురుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని ఆయన విమర్శించారు. కూటమి సభలో ఒకపథకం ప్రకారం మైకులు పనిచేయకుండా కేబుల్స్ కట్‌చేసి పవన్,చంద్రబాబు,మోదీ ప్రసంగాలను ఆటంకపరిచారన్నారు. చివరకు ప్రధానిని సన్మానించటానికి చంద్రబాబు, పవన్ చేసిన ప్రయత్నాలను కూడా అడ్డుకొని ప్రధానికి సమర్పించాల్సిన జ్ఞాపిక, శాలువాలు, బొకేలను సైతం తీసుకెళ్లనీయక పోవటం దారుణమన్నారు. సభకు వచ్చే వాహనాలను ప్రాంగణానికి పది కిలోమీటర్ల దూరంలో ఆపి ట్రాఫిక్‌జామ్ కావడానికి పోలీసులు కారకులయ్యారని రమేష్ ఆరోపించారు. జగన్ అవినీతి పాలనను అంతమొందించడానికి తెలుగుదేశం- జనసేన -బిజెపి కూటమి ఏర్పడిం దని, రాబోయే ఎన్నికల్లో వైసీపీకి సింగిల్ డిజిట్ స్థానాలు కూడా రావని రమేష్ జోస్యం చెప్పారు,

### డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలి

**సీఈఓకు భూమిరెడ్డి లేఖ**

అమరావతి(చైతన్యరథం): మార్చి 30 నుంచి ఏప్రిల్ 30 మధ్య జరగనున్న ఉపాధ్యాయుల ఎంపిక పరీక్షను వాయిదా వేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ)కి టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సీఈఓకు మంగళవారం ఒక లేఖ రాశారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో నిరుద్యోగులు పరీక్షకు సిద్ధం కావడానికి అసౌకర్యం కలుగుతుంది.అలాగే ఇప్పటికే సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులు కూడా వేలాది మంది డీఎస్సీ పరీక్ష రాస్తున్నారు.ఎస్జీటీలుగా పనిచేస్తున్న అనేక మంది స్కూల్ అసిస్టెంట్ పరీక్ష రాస్తున్నారు. వారిలో చాలామంది స్పాట్ వాల్యుయేషన్‌కు, అలాగే ఎన్నికల విధులకు,శిక్షణ కార్యక్రమాలకు కూడా హాజరు కావలసి ఉంటుంది. పరీక్షకు సన్నద్ధమయ్యేందుకు అవకాశం ఉండదు. ఇటీవలనే టెట్ పరీక్ష జరిగింది. ఆ వెంటనే డీఎస్సీ పరీక్ష పెడుతున్నారు. ఇటీవలే ఏపీపీఎస్సీ కూడా ఎన్నికల వల్ల వివిధ ఉద్యోగ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. లక్షలాది మంది నిరుద్యోగులు, ఉపాధ్యాయ ఎంపిక పరీక్షను వాయిదా వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు ఉపాధ్యాయ ఎంపిక పరీక్షను వాయిదా వేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి తగుఆదేశాలు ఇచ్చి నిరుద్యోగులకు న్యాయం చేయాలని సీఈఓను రామ్ గోపాల్‌రెడ్డి కోరారు.

## సంపాదకీయం

### వికసిత ఆంధ్ర!

సంకల్పం బలపడినపుడు సాధన సులువవుతుంది. ఇది పెద్దల మాట.

పరిస్థితుల ప్రభావంతో ఉమ్మడి రాష్ట్రం ముక్కలైనపుడు -రెక్కలు తెగిన పక్షిని తలపించింది విభజిత ఆంధ్ర. మొదలు తప్ప, ఎదుగుదలంతా పొరుగు రాష్ట్రం పాలైనపుడు -మోదు చిగురించే బాధ్యతను భుజానికెత్తుకుంది తెలుగుదేశం. 2014 ఎన్నికలలో విజయం సాధించి -ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. రాష్ట్ర పునర్నిర్మాణం శరవేగమైంది. ప్రగతి పరుగందుకుంది. భవిష్యత్ దేదీప్యమానమైంది. అలా ఊపిరిపోసుకున్నదే -నవ్యాంధ్ర. ఇది చరిత్ర! తెలుగు ప్రజలు తలెత్తుకునే రోజు ఆసన్నమవుతున్న సమయంలో.. యావత్ భారతం నవ్యాంధ్రవైపు తేరిపార చూస్తున్న తరుణంలో -కాలానికి మళ్లీ కన్నుకుట్టింది. జగన్‌రెడ్డి గద్దెనెక్కారు. ఐదేళ్ల జగన్ విధ్వంస పాలనా పద ఘట్టనలకింద నలిగి నలిగి శిథిలస్థాయికి చేరింది నవ్యాంధ్ర. ఇది -గడచిన కాలం! మొక్కవోని దీక్షతో -నవ్యాంధ్ర పునర్నిర్మాణ బాధ్యతను మళ్లీ భుజానికెత్తుకున్నారు తెలుగుదేశాధినేత. ఆయన సంకల్పం నవ్యాంధ్ర పునర్నిర్మాణం. ఆ సంకల్పానికి జనసేన పవన్ కల్యాణ్ తోడయ్యారు. వికసిత భారత్ కాంక్షతో అడుగులేస్తున్న నరేంద్రమోదీ -కలిసొచ్చారు, కదలివచ్చారు. అలా -కూటమిగట్టిన తె.జ.భాల కొత్తశక్తి నవ్యాంధ్ర పునర్నిర్మాణ సంకల్పానికి సరికొత్త ఊపిర్లూదింది. మేలి కలయికగా ఉద్భవించిన కూటమి సంకల్ప నినాదమే -వికసిత ఆంధ్ర! ఇది -వర్తమానం. సంకల్పం బలపడినపుడు సాధన సులువవుతుంది. ఆ సాధనే -వికసిత ఆంధ్ర. అద్భుత ఆవిష్కరణకు బీజం పడినట్టే.

రెండురోజుల క్రితం బొప్పూడిలో కూటమి నిర్వహించిన చారిత్రక ఎన్నికల సభ -ప్రజాగళం. సభా వేదిక నుంచి ప్రధాని మోదీ ఇచ్చిన పిలుపే -వికసిత ఆంధ్ర! నిజానికి -ఇది భవిష్యత్ రాష్ట్ర స్వరూపమే కాదు, ఎన్నికల రణన్నినాదం కూడా. విపక్ష కూటమి నిర్వహించిన ప్రజాగళం సభ నిర్లిప్తంగా సాగిందంటూ అధికారపక్షం వైసీపీ చేస్తోన్న పేలవ ప్రేలాపనలకు -సమాధానమిచ్చే సంకల్ప నినాదం. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న సభ అధ్వాన్నమంటూ కూస్తున్న కారుకూతలు -వైసీపీ ఓటమి అంగీకారానికి నిదర్శనాలు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి -రాష్ట్రానికి ఏమిచేయనుందో చెప్పలేకపోయిందంటూ విధ్వంస పాలకుడి వందిమాగధులు విసురుతున్న గుసగుసలు.. వైసీపీ రాజకీయ స్థాయిని స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్ర పునర్నిర్మాణ కాంక్షతో జతకట్టిన కూటమి -ప్రజాగళం వేదికగా ఇచ్చిన పిలుపు ఇక్కడ మరోసారి ప్రస్తావించాలి. అదే -వికసిత ఆంధ్ర! ప్రధాని మోదీ ప్రయోగించిన పదంలోనే -లోతైన అర్థముంది. అంతులేని అభివృద్ధి ఉంది. ప్రత్యర్థులను తరిమికొట్టమన్న పిలుపుంది. రాష్ట్ర భవిష్యత్ స్వరూప స్వభావాల ఆశవుంది. ఆంధ్ర ప్రగతిని ఆసేతు హిమాచలానికి తీసుకెళ్లాలన్న శ్వాస ఉంది. వికసిత భారత్ సాధన వికసిత ఆంధ్రనుంచే ఆరంభమవ్వాలన్న -ఆత్మ ఉంది. రాష్ట్రానికి -ప్రత్యేక హోదా, పోలవరానికి నిధులు, రైల్వే జోన్, ఏపీకి రావాల్సిన ఆస్తులు, ఇతర విభజన హామీలు, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేటీకరణ చేయబోమన్న హామీలను మించిన అభివృద్ధి మంత్రం -'వికసిత ఆంధ్ర'లో నిక్షిప్తమై ఉందన్న విషయం అధికారపక్ష మట్టి మెదళ్లకు తట్టకపోవడం రాష్ట్రం చేసుకున్న అదృష్టం! అర్థమైతే -అక్కసును వెళ్లగక్కి.. అరిష్టానికి, కుట్రపూరిత పన్నాగాలకు పదును పెడతారు. అది వేరే విషయం!

నిజానికి -ఇదే కూటమి 2014లో నిర్వహించిన తిరుపతి సభలోనే రాష్ట్ర వికాసానికి సాహసోపేత నిర్ణయాలు ప్రకటించింది. విశ్వసనీయతకు పెద్దపీట వేసే పార్టీల కూటమి కనుక -ఒంటరి వైసీపీ జగన్ మాదిరి పబ్బం గడుపుకునే ప్రకటనలు చేయలేదు. 'మాట తప్పను, మడమ తిప్పను' అంటూనే -నవ్యాంధ్రను నవ మోసాలతో మెలితిప్పి వదిలినట్టు గాలిమాటలు చెప్పలేదు. రాష్ట్ర విభజనతో రెక్కలు తెగిన ఆంధ్రకు -కొత్త ఊపిర్లూదారు. ఐదేళ్ల పాలనాకాలంలో -రాష్ట్రానికి కొత్త జవసత్వాలు అందించారు. ఇచ్చిన మాటమేరకు 'నవ్యాంధ్ర'ను ఆవిష్కరించారు. ఇన్ని విజయాలకు -తిరుపతి సభలో తీసుకున్న సాహసోపేత నిర్ణయాలే కారణమన్నది కాదనలేని వాస్తవం. ఇప్పుడు తిరిగి బొప్పూడి ప్రజాగళం వేదికగా మోదీ ఇచ్చిన పిలుపు -వికసిత ఆంధ్ర. అందుకు మోదీ చేసిన మార్గ నిర్దేశనం -డబుల్ ఇంజన్ సర్కార్. అంటే -కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన. ముఖ్యమంత్రి జగన్‌కు వ్యతిరేకంగా మోదీ ఒక్క విమర్శా చేయలేదని కితకితలు పెట్టుకుంటున్న వైసీపీకి -నెత్తిన పిడుగు పడుతున్న ఘట్టం తట్టడంలేదు. గద్దెపైనున్న జగన్ పక్షాన్ని కూకటి వేళ్లతో పెకలించి పారేయమని చెప్పడమే -డబుల్ ఇంజన్ సర్కార్ పిలుపులోని అంతరార్థం. అది అర్థంకాక -లేకి విమర్శలతో కాలం వెళ్లబుచ్చుతున్న వైసీపీ భజన బృందాలను చూసి రాష్ట్ర ప్రజలు నవ్వుతున్నారు. 'ప్రజాగళం' వేదికపై చంద్రబాబు -యావత్ భారతం మోదీ నాయకత్వంలోనే ముందుకెళ్తోందని ఎందుకన్నారో, మోదీని 'విశ్వగురు'గా ఎందుకు సంబోధించారో.. -అక్కసు వెళ్లగక్కుతున్న వైసీపీ మట్టిమెదళ్లకు ఓటమి తరువాతగానీ అర్థంగాకపోవచ్చు!

## మాటకు మాట



**ఇడుపులపాయ నుంచే 'మేమంతా సిద్ధం' జగన్ బస్సు యాత్ర ప్రారంభం: సజ్జల రామకృష్ణారెడ్డి**



కామన్‌మేన్: పర్ఫెక్ట్! ఫైనల్‌గా చేరాల్సింది అక్కడికేగా!!

**స.రా: సిద్ధం జరిగిన ప్రాంతాలు కాకుండా మిగిలిన చోట్లే యాత్ర.**

కా.మే: సమన్యాయం! జనాన్ని సమంగా నంపుతారన్నమాట.

**స.రా: సిద్ధం సభలు జాతీయస్థాయిలో పేరు పొందాయి.**

కా.మే: గిన్నిస్‌కి అప్లై చేయరాదూ....?

**స.రా: దానికి కొనసాగింపుగానే 'మేమంతా సిద్ధం'...**

కా.మే: ఓహో.. దీని తర్వాత చేస్తారా?

**స.రా: అందరూ ఆశ్చర్యపడేలా సభలుంటాయి.**

కా.మే: అదేంటీ.. ప్రాణం పోయేలా కదా ఉండాలి!

**స.రా: జగన్ సభలకు ఊర్లకు ఊర్లే కదిలి వస్తాయి**

కా.మే: ఊళ్లేం ఖర్మ? హైవేలు, కాల్వలు, చెట్లు చేమలూ, కొండలు కోనలూ.. అన్నీ కదుల్తున్నాయి..

**స.రా: ఈ ఐదేళ్లలో 20 ఏళ్ల అభివృద్ధిని సాధించాం.**

కా.మే: కరెక్టే.. సాధించడమంటే 'సంపాదించటమే'.

**స.రా: సీఎంగా ప్రజల సంక్షేమం కోసం వైఎస్ జగన్ కష్టపడ్డారు.**

కా.మే: తాడేపల్లి గుడారంలో.. 'కట్టలు' విప్పుతుంటే -లెక్కతేలినట్టుంది, పాపం ఎంత కష్టపడ్డారో!!

# జగన్‌పై అన్నదాత కన్నెర్ర!

కడుపునకు అన్నం తినేటోడు -పెట్టెటోడ్ని ఏడిపించడు. కాని -ఐదేళ్లుగా ఏడ్చాం. పగబట్టిన ప్రభుత్వం అన్నదాతల్ని అనాధలు చేస్తే -ఏడ్చాం. నమ్మించి నట్టేట ముంచితే -ఏడ్చాం. పెట్టుబడులు లేక -ఏడ్చాం. మద్దతు ధర దొరక్క -ఏడ్చాం. భరోసా కేంద్రాల్లో అమ్మలేక.. సర్కారీ కొర్రీలకు వేగలేక.. దళారుల దాష్టీకాన్ని తాళలేక.. అన్నదాతలమని చెప్పుకోలేక.. ఐదేళ్లుగా ఏడ్చాం. 'సాయం'లేని వ్యవసాయాన్ని నమ్ముకున్నందుకు -మమ్మల్ని మేమే తిట్టుకుంటూ ఏడ్చాం. ఇంకిన కన్నీళ్లను దిగమింగుతూ -ఏడుస్తూనే ఉన్నాం. పండించడం తెలిసినోళ్లం. మంటెట్టడం తెలీదా? ఐదేళ్ల మా కష్టం నిప్పై రగులుతోంది. ఆ నిప్పు -ఎక్కడెట్టాలో ఎప్పుడెట్టాలో ఎలా పెట్టాలో కూడా మాకు తెలుసు. మమ్మల్ని పట్టించుకోని సర్కారును -మేం పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఇదీ రాష్ట్రంలో ఓ బడుగు రైతు ఆవేదన. బాగా చదువుకుని కూడా -తరాలుగా వస్తున్న సాగు సంప్రదాయాన్ని వదులుకోలేక అన్నదాత అవతారమెత్తిన ఓ చదువరి కడుపుమంట కూడా.

ప్రకృతి విపత్తులు ఎప్పుడు ఎటునుంచి దెబ్బకొడతాయో రైతుకు తెలీదు. అయినా భయపడడు. విపత్తులు ఎదురొస్తున్నా విత్తులు నాటుకుంటూ ముందుకెళ్తాడు. అలాంటిది -ఐదేళ్లలో జగన్ సర్కారు కొట్టిన దొంగదెబ్బకు రాష్ట్ర రైతాంగం విలవిల్లాడింది. సాగును గాలికొదిలి కూలికి పోయిన రైతు కుటుంబాలు లెక్కలేనన్ని. రైతుల్ని -పంటకు పట్టిన పురుగుల కంటే హీనంగా వైసీపీ సర్కారు చూడటమే అందుకు కారణం. ధాన్యం రైతుతో.. జగన్ చెలగాటమే ఆడాడు. కేంద్రం నిర్ణయించిన మద్దతు ధర దక్కనివ్వ లేదు. రకరకాల కొర్రీలు పెట్టి కొనుగోలు సాగనివ్వలేదు. ఎకరాకు రూ.40 వేలకు పైగా పెట్టుబడి పెట్టే రైతుకు ఏనాడూ లాభం రానివ్వలేదు. నాణ్యమైన ధాన్యమైనా క్వింటాలుపై రూ.100 కోత తప్పలేదు. పొరబాటున ధాన్యం తడిస్తే -రైతు నెత్తిన తడిగుడ్డే. రాష్ట్ర రైతాంగం ముక్తకంఠంతో చెప్పే మాట.. -సగటున ఎకరాకు పదివేలకు పైగానే నష్టపోయామని. ఇది గత ఐదేళ్ల పరిస్థితి. ధాన్యం సేకరణకు జగన్ సర్కారు పెట్టిన ప్రతిబంధకాలు -రైతాంగాన్ని నట్టేట ముంచేశాయి. ఎన్నికలకు ముందు చేతులెత్తి జోడిస్తూ -రైతాంగాన్ని గుండెల్లో పెట్టుకుంటానన్న జగన్ -గద్దెనెక్కిన తరువాత అన్నదాతకు గుండెలు తీసిన బంటే అయ్యాడు. ముఖ్యంగా -ధాన్యం సేకరణ విషయంలో సర్కారు అనుసరించిన తీరు -రైతాంగాన్ని పెను ప్రమాదంలో పడేసింది. జగన్ గద్దెనెక్కిన తొలి ఏడాదిలో 83 లక్షల టన్నుల ధాన్యం సేకరిస్తే.. 22-23 నాటికి 49 లక్షల టన్నులకు పరిమితం చేసిందంటే రైతు పరిస్థితిని అంచనా వేసుకోవచ్చు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరిస్తున్నామని, సేకరణలో మిల్లర్ల పాత్రను పూర్తిగా నియంత్రించామని గొప్పలు చెప్పుకోవడం తప్ప -క్షేత్రస్థాయిలో పరిస్థితి పూర్తిగా భిన్నమని ఏ రైతునడిగినా చెప్తున్నాడు. గత మూడేళ్లలో ఏ ఒక్కసారీ రైతు భరోసా కేంద్రానికి ధైర్యంగా వెళ్లలేకపోయామని రైతాంగం బాధగా చెప్తోంది. కేంద్రాలకు వచ్చే రైతులకు ఎదురయ్యే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఈ-క్రాప్, ఈ కేవైసీ, పంట నమోదు, తేమ శాతం పరిశీలన.. అనేక రకాల వేధింపులు. ఇవన్నీ దాటుకుంటే, మిల్లర్లూ అంగీకరిస్తే.. అప్పుడు ధాన్యం కొనుగోలు. ఇదీ -జగన్ పాలనలో అన్నదాతకు పట్టిన దుస్థితి.

గద్దెపైకి జగన్ వచ్చిన దగ్గర్నుంచీ -ప్రకృతి సైతం రైతుపై దాడి చేస్తూనే ఉంది. కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల్లో నారుమళ్ల దశ నుంచి నాట్లు పూర్తయ్యే నెలవరకూ -ప్రతీ ఏటా నీటి మునకనుంచి తప్పించుకోలేకపోయారు. పంట చేతికొచ్చే సమయానికి తుపాను దెబ్బలు ఎదుర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని అమ్ముకోడానికి పడిన పాట్లు తక్కువేం కాదు. 2023 మిగ్జాం తీవ్ర తుపాను ధాటికి కోతకు కొచ్చిన పంట నేల వాలడంతో.. కొన్ని జిల్లాల్లో రైతులు దమ్ము తొక్కించేశారు. గతేడాది అంబేద్కర్ కోనసీమ, ఉమ్మడి పశ్చిమ గోదావరి, గుంటూరు, కడప జిల్లాల్లో పంట విరామం ప్రకటించాల్సిన దుస్థితి. ముంపు భయంతో ఖరీఫ్‌ను వదులుకున్నా -జగన్ సర్కారుకు చీమకుట్టినట్టూ లేదు. మరోపక్క పెట్టుబడి అప్పుల నుంచి త్వరగా బయటపడటానికి రైతు ఆదుర్దా పడతాడు. చేతిలోని ధాన్యాన్ని తెగనమ్మడానికీ సిద్ధపడతాడు. అలాంటి పరిస్థితుల్లోనూ -జగన్ సర్కారు రైతును నిర్లక్ష్యానికి గురి చేసింది. అమ్ముకున్న ధాన్యానికి మూడు నెలల తరువాతగానీ సొమ్ము జమయ్యేది కాదని రైతాంగం చెప్తోంది. గత నాలుగున్నరేళ్లలో వడ్డీలు కట్టలేక సతమతమయ్యామని రైతులు చెప్తున్నారు. రాష్ట్ర రైతాంగం అదృష్టం బావుండి -జగన్ పాలన ముగిసింది. లేదంటే.. ఈ సీజన్‌కు ఏకీకృత విధానం అమల్లోకి వచ్చి ఉండేది. ఇసుక అమ్మకాలను ఒకే సంస్థకు కట్టబెట్టి భారీ ఎత్తున వసూళ్లకు పాల్పడ్డారు. మద్యం సరఫరాను ఏకీకృతం చేసి -కేవలం నగదుకే సొంత బ్రాండ్ల అమ్మకాలు చేపట్టి దారుణంగా దోచేశారు. అదే మాదిరిగా రబీ ధాన్యం సేకరణనూ ఏకీకృతం చేయాలనుకున్నారు. అంటే -బాధ్యతల్ని జిల్లాకో రైస్‌మిల్లర్‌కు అప్పగించాలని ప్రభుత్వం భావించింది. దీనికి అనుగుణంగా టెండర్లూ పిలిచింది. పొరబాటున జగన్ అధికారంలోకి వస్తే -ఏకీకృత విధానం అమల్లోకి రావడం ఖాయం. అప్పుడిక మిల్లరు చెప్పినట్లు రైతులు తలూపాల్సిందే.



నాలుగేళ్లలో -కౌలు రైతుకు ప్రభుత్వం నుంచి భరోసా దక్కిందే లేదు. కౌలు కార్డుల్లేవంటూ పంటనష్టానికి పెట్టుబడి రాయితీని ఎగ్గొట్టారు. బీమా అందలేదు. ఇతర రాయితీలూ లేవు. కూలీనాలీ చేసి కూడబెట్టిన సొమ్ముతో ఎకరా, రెండెకరాలు కౌలుకు తీసుకుని పెట్టుబడి పెట్టిన రైతులు లెక్కలేనంత మంది. సాగుపై ఆశతో మడిలోకి దిగినా.. చిల్లిగవ్వా దక్కక సాగు వదిలేసిన కౌలు రైతులు రాష్ట్రంలో కోకొల్లలు.

2023-24లో వరి సాధారణ విస్తీర్ణం 57.88 లక్షల ఎకరాలు. కాని -44.88 లక్షల ఎకరాల (77.53 శాతం) విస్తీర్ణంలోనే నాట్లు పడ్డాయి. కరవు కారణంగా చాలా ప్రాంతాల్లో వరి ఎండిపోయింది. కృష్ణా డెల్టాలో నీరందక రైతులు రోడ్డెక్కాల్సిన దుస్థితి. పంట కోత సమయంలో... మిగ్జాం తుపాను ముంచేసింది. ఇన్ని కష్టాలను ఎదుర్కొంటున్నా -ఆంధ్ర రైతులు గొప్ప దిగుబడినే సాధిస్తున్నారు. అయినా -కష్టాల్లోనే కొట్టుమిట్టాడుతున్నారు. జగన్ పాలనా మహిమ!

ధాన్యం సేకరణపై సర్కారు ఉక్కుపాదం మోపింది. 2019-20 ఆర్థిక సంవత్సరంలో 85 లక్షల టన్నులను సేకరిస్తే.. 2022-23 నాటికి దాన్ని 49 లక్షల టన్నులకు కుదించింది. నిజానికి ఆయా సంవత్సరాల లెక్కలను పరిశీలిస్తే.. ఉత్పత్తి తగ్గుదల 4 లక్షల టన్నులుగా కనిపిస్తే.. సేకరణ మాత్రం 35 లక్షల టన్నుల మేర కోత పెట్టారు. ఆంధ్రప్రదేశ్ నుంచి నాణ్యమైన 'జయ' రకం బియ్యాన్ని సరఫరా చేస్తే తీసుకుంటామని గతేడాది కేరళ ప్రభుత్వం కోరింది. జగన్ సర్కారు చేసిన హడావుడితో.. 'జయ' రకం వేస్తే వాటిని కొంటారనే ఆశతో సాగు చేసిన రైతులు.. చివరకు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకున్నారు. ఎందుకంటే -జగన్ సర్కారు ఉద్దేశపూర్వకంగానే దగా చేసింది. కాని -అవి మిల్లర్లకు చేరాక ధర పెరిగింది.

-ప్రవవి

# జగన్ పాలనలో ఊరూరా ఇసుకాసురులే

- ఎన్నికల కోడ్ వచ్చినా అక్రమాలు ఆపరా?
- మిస్టర్ క్లైలే అనిల్ ఇంకెంత దొచుంటావని ప్రశ్నించిన వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): జగన్ రెడ్డి పాలనలో వీధికో రౌడీ ఊరుకో బకాసురుడు ప్రాంతానికో ఇసుకాసురులు తయారయ్యారని పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా ధ్వజమెత్తారు. పమిడిముక్కల మండలం లంకపల్లి గ్రామ ఇసుక రీచులో అక్రమ ఇసుక తవ్వకాలకు శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఎన్నికల కోడ్ వచ్చి నాలుగు రోజులైనా ఇంకా ఎమ్మెల్యే క్లైలే అనిల్ కుమార్ దోపిడీ ఆగడం లేదని మండిపడ్డారు. గత ఐదు సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని లూటీ చేశారు. ఇప్పుడు ఎన్నికలు సమీపించడం, మళ్ళీ గెలిచే పరిస్థితి లేకపోవడంతో.. వెలుగు ఉండగానే ఇల్లు సర్దుకోవాలి అనేలా అందిన కాడికి దోచుకుంటున్నాడు. ఇప్పటికే ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేశాం. ఇప్పుడు కూడా అధికారులకు సమాచారం అందించాం. అయినా ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అరాచకానికి రోడ్లే నిదర్శనమని మండిపడ్డారు. నియోజకవర్గంలోని ఈ గ్రామానికి వెళ్లే రోడ్డు కూడా నడిచే పరిస్థితి లేదు. ఆ రోడ్లు మరమ్మతులు చేయాలని ఎంతమంది ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోని ఎమ్మెల్యే తన దోపిడీ కోసం ఏకంగా నదిలో రోడ్ వేశాడు. మిస్టర్ క్లైలే నీ టైం అయిపోయింది. నీ దోపిడీకి ఇకనైనా తెరలించు. అధికారులు రాజ్యాంగబద్ధంగా పనిచేయాలి. ఇసుక అక్రమాలను తక్షణమే అడ్డుకోవాలని వర్ల కుమార్ రాజా డిమాండ్ చేశారు.

## చిలమత్తూరులో నెలవల ఆధ్వర్యంలో

# సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమం



సూళ్లూరుపేట (చైతన్యరథం): నాయుడుపేట మండలం చిలమత్తూరు గ్రామం, కాపులూరు పంచాయతీల నందు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీల ఉమ్మడి శాసనసభ అభ్యర్థిని డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ పార్లమెంట్ సభ్యులు సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం నాయుడుపేట మాజీ అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

మొదట గ్రామంలోని శ్రీ అంకాలమ్మ దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టబోతున్న సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గుర్తు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన డాక్టర్ నెలవల విజయ్ శ్రీని గ్రామ ప్రజలు హారతులు పట్టి అపూర్వ స్వాగతం పలుకుతూ విజయమ్మ మీదే విజయం అంటూ నినాదాలతో హోరెత్తించారు.

## క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయండి



బూత్ స్థాయి నాయకులే పార్టీకి వారదులు
- సార్వత్రిక ఎన్నికలకు జరగనున్న 54 రోజులే అత్యంత కీలకం
- బూత్ స్థాయి నాయకులతో ఉదయగిరి టీడీపీ నేత కాకర్ల సురేష్

ఉదయగిరి (చైతన్యరథం): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసుకుని ప్రతి ఓటర్ని గుర్తించి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించాలని ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ నేత కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బొమ్మ రాజు చెరువు సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జలదంకి మండల బూత్‌స్థాయి సమావేశం నిర్వహించారు. జలదంకి మండల కన్వీనర్ కె.మధుమోహన్‌రెడ్డి అధ్యక్షతన క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మండపల్లి మాల్యాద్రి సారథ్యంలో రైతు అధ్యక్షులు పి.భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో ఎనిమిది మంది యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు 47 మంది బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకొని ఓటర్లకి దగ్గర కావాలన్నారు. కొత్త ఓటర్ల నమోదుకి ఎన్నికల సంఘం వచ్చే నెల 15 వరకు అవకాశం ఇచ్చిందని ఈ అవకాశాన్ని బూత్ కన్వీనర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ 54 రోజులు అత్యంత కీలకమని, సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీ కార్యాలయం నుండి మేనేజర్ మరియు ఇతర సిబ్బంది అందుబాటులో ఉంటామని ఎవరికి ఎలాంటి సందేహాలు, ఎదురైన తెలియపరచాలన్నారు. బూతు కన్వీనర్లు అందరికీ ఓటర్ల లిస్టు తో పాటు రెండు టీ షర్టు రెండు టోపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కాకర్ల సురేష్ ప్రసార పాంప్లెట్లు సూపర్ సిక్స్ పథకాల నమోనాతో కూడిన కార్డు తెలుగుదేశంపార్టీ సంచితో ఇవ్వడం జరిగింది. విలువైన సమాచారం సేకరించేందుకు తగిన రిజిస్టర్ అందజేశారు. మండలంలోని జనసేన-బీజేపీ నాయకులతో కలిసి బూతు కన్వీనర్ కమిటీని ఏర్పాటు చేసుకొని ముందుకు పోవాలన్నారు. తెలుగుదేశం గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జలదంకి మండలం యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు బూత్ కన్వీనర్లు ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పిలుపు

మండపేట (చైతన్యరథం): రాబోయే ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు కోరారు. రాయవరం మండలం, సోమేశ్వరం గ్రామంలో మంగళవారం బూత్ ఇన్‌ఛార్జ్‌లు, కుటుంబ సాధికార సారథులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైసీపీ ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని ఏ రకంగా సర్వనాసనం చేశారో, ఉచిత పథకాల పేరుతో రూపాయి ఇస్తూ ప్రజల దగ్గర నుండి 10 రూపాయలు ఏవిధంగా లాక్కుంటున్నారో అన్న విషయాన్ని వివరంగా ప్రజలకు తెలియజేయాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. జగన్ ప్రభుత్వ పాలనలో ఎలాంటి పరిశ్రమలు రాష్ట్రానికి రాకపోగా ఉన్న పరిశ్రమలను వెనక్కి వెళ్లేలా చేసిన ఘనత జగన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రజలందరూ ఆలోచించాలని, రాష్ట్రం బాగుపడాలన్నా, చదువుకున్న యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్నా, రైతాంగం తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర రావాలన్నా, మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నా, అన్ని వర్గాల వృత్తుల వారికి న్యాయం జరగాలన్నా చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలందరూ టీడీపీ-జనసేన-బీజేపి కూటమిని గెలిపించాలని ఈ సంధర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు వై.ఆర్.కె.పరమహంస, గ్రామశాఖ అధ్యక్షులు నాగదేవర అమ్మిరాజు, రావుల సత్యన్నారాయణ, కడియాల వెంకటరమణ, గుత్తుల శ్రీనివాసు, దండంగి వైసాదాన్, కొవ్వూరి సత్యన్నారాయణరెడ్డి, పిచ్చుక రాజేశ్వరరావు, కుదుపూడి ఉమా శ్రీనివాస్, తదితర్లు పాల్గొన్నారు.



## సైకో పోవాలి సైకిల్ రావాలి



- కురుపాంలో టీడీపీ నేతల ఎన్నికల ప్రచారం

కురుపాం (చైతన్యరథం): మరికొద్ది రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో సైకో పాలన పోయి... సైకిల్ పాలన రావాలని, రాష్ట్రంలోని ప్రజలంతా కోరుకుంటున్నారని టీడీపీ నేతలు వ్యాఖ్యానించారు. మంగళవారం నియోజకవర్గంలోని కురుపాం పట్టణంలో వైరిచర్ల కాలనీ, ప్రదీప్ కాలనీ, మంతెన వలసలో మండల పార్టీ అధ్యక్షుడు కొండయ్య అధ్వర్యంలో టీడీపీ - జనసేన- బీజేపీ ఉమ్మడి అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, దోచుకోవడం దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ నాయకులు బరితెగించి వ్యవహరించారని అన్నారు. జగన్ పాలనలో వ్యవస్థలన్నీ సర్వనాశనమైయాయని రాష్ట్రాభివృద్ధి జరగాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.

## వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి



- చీరాలలో ఎం.ఎం. కొండయ్య ఇంటింటి ప్రచారం

చీరాల (చైతన్యరథం): జగన్ లాంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం దురదృష్టకరమని, దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు ప్రజలు వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని నియోజకవర్గ టీడీపీ నేత ఎం.ఎం. కొండయ్య వ్యాఖ్యానించారు. మంగళవారం బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో కొండయ్య పాల్గొని ఇంటింటి ప్రచారం చేపట్టారు. టీడీపీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్ర అంధకారంలోకి నెట్టారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు జగన్ దెబ్బకు కుదేలు అయ్యారని అన్నారు. రాష్ట్రానికి మంచి రోజులు రావాలంటే టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటమి భయంతో వైసీపీ నాయకుల పిచ్చి ప్రేలాపనలు

# జగన్ కు బుద్ధి చెప్పేందుకు సమయం అసన్నమైంది

- మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి (చైతన్యరథం): ఓటమి భయంతో వైసీపీ నాయకులు పిచ్చి ప్రేలాపనలకు పాల్పడుతున్నారని, బొప్పూడిలో జరిగిన ప్రజాగళం సభ జన ప్రభంజనంలా చారిత్రాత్మకమైన సభలా జరిగిందని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. బొప్పూడి సభకు 12 కిలోమీటర్ల దూరంలో నేను ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయానంటే.. సభకు ఎంత భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారనేది అర్థం చేసుకోవాలన్నారు. సభకు ఏటూ చూసినా 15 కిలోమీటర్లు ట్రాఫిక్ ఆగిపోయిన పరిస్థితి నెలకొందని, సభలో ఒక భాగం ప్రజలుంటే.. మూడు భాగాలు సభ బయట ట్రాఫిక్?లోనే ఉన్నారన అన్నారు. ట్రాఫిక్?ను క్లియర్ చేయడంలో, జనాన్ని కంట్రోల్ చేయడంలో పోలీస్ వ్యవస్థ తీవ్ర వైఫల్యం చెందిందని మండిపడ్డారు. పోలీస్ వ్యవస్థ కావాలనే ట్రాఫిక్ సమస్యను సృష్టించిందని, ఓటమి భయంతో తట్టుకోలేక వైసీపీ నాయకులు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం అసన్నమైందని, వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పి ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు.

# చరిత్రలో నిలిచేలా ప్రజాగళం సభ విజయవంతం

## – ప్రజాగళం సభతో వైసీపీకి ఓటమి ఖరారు : గోరంట్ల, జ్యోతుల నెహ్రూ

రాజమండ్రి, జగ్గంపేట (చైతన్యరథం): ప్రజాగళం సభలో పోలీసుల ఘోర వైఫల్యం అడుగడుగునా కనిపించిందని పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, యంత్రాంగంతో సమర్థవంతంగా పని చేయించటంలో పూర్తిగా విఫలమయ్యారని రాజమండ్రి రూరల్ నియోజకవర్గం టీడీపీ - జనసేన - బిజెపి ఉమ్మడి అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. వారు మీడియాతో మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరి పేట బొప్పూడి "ప్రజాగళం" సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నాతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలి అని లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతం అని ఆయన అన్నారు.బీజేపీ, టీడీపీ, జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో నభవిష్యత్ అన్నట్టు విజయవంతమైంది అని దీనితో అధికార పార్టీ వెన్నులో వణుకు పుట్టిందని మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాదిమంది సభకు రాలేకపోయారు అని ఆయన అన్నారు.

ప్రధానమంత్రి ఈ సభ ద్వారా ఒకటి స్పష్టం చేశారు. ఏపీ ప్రజల కష్టాలు తనకు తెలుసని, వచ్చే ఐదేళ్ల ఎంతో కీలకమైనవని ఆయన చెప్పారు. అనిఏపీ ప్రజలకు అండగా ప్రధాని ఉంటానన్నారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి, దోపిడీలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారు అని గోరంట్ల అన్నారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరి సభ ద్వారా తెలుస్తోందని, ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపునిచ్చారు. అని ఆరోగ్య శ్రీ సహా అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తున్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటా అంతా తామే ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటోందని ప్రధాని చెప్పింది నూటికి నూరుపాళ్ళ నిజం. అని అన్నారు. లక్షలాదిమంది ప్రజలు హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా? కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది.





స్వయంగా ప్రధాని హాజరైన సభ వైపు జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా? పోల్స్ ఎక్కినవారు దిగాలని, వారిని స్థానిక పోలీసులు నియంత్రించాలని స్వయంగా ప్రధానే చెప్పారంటే పోలీసు వైఖరి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రధానమంత్రి సభలో క్రౌడ్ మేనేజ్‌మెంట్ బాధ్యత ఎవరిది? అధికారులను ఏర్పాటుచేసి, జనాన్ని నియంత్రాంచాల్సిన బాధ్యత సీనియర్ పోలీసు అధికారులకు లేదా? మరి ఎందుకు నిర్లక్ష్యం వహించారో తేలాలి.

ప్రధాని భద్రత, జనం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పోలీస్ బాస్‌లు ఎందుకు పట్టించుకోలేదో చీఫ్ ఎలక్షన్ కమిషన్ సమగ్ర విచారణ చేయాలి. జగన్ రెడ్డి ప్రభుత్వంతో పాటు అందు లో పనిచేస్తున్న కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే సభ కు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారు. అని సభకు అడ్డంకులు సృష్టించాలని చూసిన వారిని విచా రించి తగిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిటీ వారిని కోరారు.

# గిరిజనులపై అరాచక పాలన సాగించిన జగన్‌రెడ్డి

**- టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. ధారు నాయక్**



అమరావతి (చైతన్యరథం): గత తెలుగుదేశం పార్టీలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న ఆదివాసీ గిరిజనులు వైసీపీ పాలనలో తీవ్ర అన్యాయానికి గురి అవుతున్నారని టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు ఎం.ధారునాయక్ వ్యాఖ్యానించారు. గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలుగుదేశం ప్రభుత్వ గిరిజనులకు పారిశ్రామిక రాయితీలు అందిస్తే. జగన్ రెడ్డి ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని ధ్వజమెత్తారు. వైసీపీ అరాచక పాలనను ఎండగడుతూ మంగళవారం ధారు నాయక్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. పారిశ్రామిక రాయితీలు రద్దు చేయడమే కాకుండా ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులను సైతం దారి మళ్లించిన గిరిజన ద్రోహి జగన్ రెడ్డి అని మండిపడ్డారు. నాడు చంద్రబాబు నాయుడు ఆదివాసీలు ఉద్యోగ-అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి చూసి ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా జీవీవీకే స్కూల్స్‌లను ఏర్పాటు చేసి గిరిజన నిరుద్యోగ యువత కు ఉద్యోగాలు కల్పించారు. జగన్‌రెడ్డి వాటిని జీపీఎస్ స్కూల్స్‌గా మార్చి అనేక స్కూల్స్ మూసి వేయించాడు. జీవో నెంబర్ 3 రద్దు కాబడితే ప్రస్తుత ప్రభుత్వం కోర్టులో ఈరోజు వరకు ఎలాంటి రివ్యూ పెటీషన్ వేయలేదన్నారు. ప్రతీ పేద కుటుంబంలో పుట్టిన ప్రతీ పిల్ల వాడు నాణ్యమైన విద్యా, కార్పొరేట్ విద్యా అందివ్వాలని టీడీపీ ప్రభుత్వం బెస్ట్ అవైలబల్ స్కూల్స్ లో పిల్లలను జాయిన్ చేస్తే ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందన్నారు. అలానే రైతులు పండించిన చింత పండు, జీడీ, మామిడి, పసుపు, చీపుర్లు, పైన్ ఆపిల్ మొదలగు ఉత్పత్తుల ను గిట్టుబాటు ధర లేకుండా చేసి, పూర్తి స్థాయిలో దళారీ వ్యవస్థలోకి నెట్టేసేలా చేసేసిందని ధ్వజమెత్తారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, వెంటనే డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ధారు నాయక్ డిమాండ్ చేశారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి



**- డిమాండ్ చేసిన టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు**

గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్‌మెంట్ కో ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం గన్నవరం తాహసీల్దార్ కార్యాలయం ఆవణలో జిల్లా జయింట్ కలెక్టర్ గీతాంజనలి శర్మ ఏర్పాటు చేసిన సమావేశంలో పలు పార్టీలకు చెందిన నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... రాబోయే శాసనసభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళి నీ పాటించాలని ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో రాజకీయ పార్టీల పక్షాన ఉన్న ఫ్లెక్సీలు,బోర్డులు తొలగించాలని సొంత స్థలాలలో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలంటే అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారని అన్నారు. ఎటువంటి రాజకీయ కార్యక్రమాలు చేపట్టాలన్నా ఆన్‌లైన్ ద్వారా ఎన్నికల కమిషన్ సువిధ యాప్‌ను ఏర్పాటు చేసిందని దీనిలో రాజకీయ పార్టీలు హోర్డింగులు,ఫ్లెక్సీలు, సమావేశాలు, తాత్కాలిక ఎన్నికల కార్యాలయాలు,మైక్ ప్రచారంకి సంబంధించిన నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తులు అందజేస్తే త్వరితగతిన సింగిల్ విండోలో అనుమతులు మంజూరు చేస్తామని గీతాంజలి శర్మ తెలియజేశారని అన్నారు. గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా అధికార పార్టీ తరఫున బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటుచేసిన "సిద్ధం" హోర్డింగులను వెంటనే తొలగించాలని నియోజకవర్గంలోని వివిధ పోలింగ్ స్టేషన్లలో భవనాలపై ఇంకా వైసీపీ రంగులు అధికారపార్టీ స్లోగన్స్ ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని, నియోజకవర్గ వ్యాప్తంగా ఫారం 6 కు సంబంధించి 352 దరఖాస్తులు, ఫారం 7 కి సంబంధించి 286 దరకాస్తులు,ఫారం 8 కు సంబంధించి 314 దరఖాస్తులు, ఇంకా పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని తాము ఫిర్యాదు చేసినట్లు వెంకట గోపాలకృష్ణ తెలిపారు. ఈ సమావేశంలో సువిధ యాప్ గురించి పి.పి.టి ఇచ్చి రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పుస్తకాలను అందజేశారు.

ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తంగిరాల శ్రీనివాసరావు,నాదెండ్ల మోహన్, నీలం ప్రవీణ్ కుమార్, కళ్ళం వెంకటేశ్వరరావు, సుంకర వీరభద్ర ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయ ప్రతినిధి కొండిశెట్టి జగన్మోహన్ రావు, గన్నవరం తహసిల్దార్ ఎన్.వి.ఎస పవన్ కుమార్,ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ ఏ.ఎస్.ఆర్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుంటుపల్లి నాగేశ్వరరావు ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది

**- నివాళులర్పించిన బీద రవిచంద్రయాదవ్**

నెల్లూరు (చైతన్యరథం): టీడీపీ సీనియర్ నేత, జాతీయ క్రమశిక్షణ సంఘం ఉపాధ్యక్షులు గుంటుపల్లి నాగేశ్వర రావు ఆకస్మిక మరణం టీడీపీకి తీరని లోటు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవి చంద్రయాదవ్ వ్యాఖ్యా నించారు. ఆయన ఆకస్మిక మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఈ మేరకు ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

టీడీపీ శ్వాసగా జీవించిన నాయకుడు గుంటుపల్లి నాగేశ్వరరావు అని, పార్టీ అప్పగించిన ఏ బాధ్యతలనైనా నిబద్ధతో పనిచేసేవారని గుంటుపల్లి నాగేశ్వరరావు ఇక లేరన్న వార్త జీర్ణించుకోలేకున్నామని అన్నారు. గుంటుపల్లి నాగేశ్వరరావు బీసీ



వర్గాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని, బీసీల అభ్యున్నతి, అభివృద్ధి కోసం తపించేవారని అన్నారు. నాగేశ్వరరావు మృతితో క్రమశిక్షణ కలిగిన బీసీ నాయకు డిని తెలుగుదేశం పార్టీ కోల్పోయిందన్నారు. గుంటుపల్లి నాగేశ్వర రావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరు కుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

# ప్రజాగళం విజయవంతంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్న వైసీపీ నేతలు

**- రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు**



అమరావతి (చైతన్యరథం): "చిలకలూరి పేటలో జరిగిన ప్రజాగళం సభ విజయవంతంతో వైసీపీ నేతలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ప్రధాని వచ్చిన సభకు పోలీసులు సహకరించుకున్నా సభను విజయవంతం చేశాం. అందుకే వైసీపీ నేతలు కడుపు మంటతో అవాకులు చెవాకులు పేలుతున్నారు." అని రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు వ్యాఖ్యానించారు. ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో ప్రభుత్వంపై మండిపడ్డారు. మేం బీజేపీ, జనసేనతో పొత్తు పెట్టుకుంటే వైసీపీకి నేతలకు వచ్చిన ఇబ్బందేంటి? అని ప్రశ్నించారు. ప్రజా గళం సభకు వచ్చిన జనాలపై వైసీపీ తప్పుడు ప్రచారం సిగ్గుచేటు అని, ఇప్పటి వరకు జరిగిన అన్ని సిద్ధం సభలకు వచ్చిన జనాల్ని కలిపి లెక్కించినా ప్రజాగళం సభ బయటి రోడ్డు మీద ఉన్నంత మంది కూడా లేరని అన్నారు. గ్రీన్ మ్యాట్లలో గ్రాఫిక్ డిజైన్ తో సిద్ధం సభల్లో లేని జనాన్ని ఉన్నట్టుగా చూపించుకోవటానికి సిగ్గుగా లేదా? అని ప్రశ్నించారు. వైసీపీ పని అయిపోయింది. మరో 55 రోజుల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావటం ఖాయమని శ్రీరామ్ చినబాబు వ్యాఖ్యానించారు.

# పవన్ కళ్యాణ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలి

**- నియోజకవర్గ శ్రేణులకు ఎన్.వీ.ఎస్.ఎస్ వర్మ పిలుపు**

పిఠాపురం (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిగా నియోజకవర్గంలో పోటీ చేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను అత్యధిక మెజారిటిలో గెలిపించాలని నియోజకవర్గ కార్యకర్తలకు, ప్రజలకు టీడీపీ ఇన్ ఛార్జ్ ఎన్ వీఎస్ఎస్ వర్మ పిలుపునిచ్చారు. మంగళవారం పిఠాపురం టీడీపీ కార్యాలయంలో వర్మ అధ్యక్షతన ఎస్సీ, బీసీ నేతలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను అత్యధిక మెజారిటితో గెలిపించుకుందామని, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేద్దామని అన్నారు. నియోజకవర్గంలో పేద విద్యార్థులకు కోసం వర్మాస్ కావ్య ఫౌండేషన్ ద్వారా అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఉచిత మెటీరియల్ తో కూడిన ఎమ్‌సెట్ ఉచిత కోచింగ్ సెంటర్ ఈ ఏడాది కూడా నిర్వహించబడుతుందని అన్నారు. ఆసక్తి కలిగిన వారు పిఠాపురం రాజావారి కోట వద్ద అంజనా కాలేజీ పక్కన గల టీడీపీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బొప్పూడి సభ భద్రతా లోపాల వెనుక అధికార పార్టీ కుట్రలు



## - సమగ్ర దర్యాప్తు జరిపించాలి..
## వైసీపీ పోలీసులను పక్కన పెట్టాలి: ప్రత్తిపాటి

చిలకలూరిపేట (చైతన్యరథం): బొప్పూడి సభలో భద్రతా లోపాలు పూర్తిగా అధికార పార్టీ కుట్రే అని మాజీమంత్రి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. స్వయంగా ప్రధానమంత్రి పాల్గొన్న సభ విషయంలో కూడా వైసీపీ ఇలా వ్యవహరించడం అత్యంత దారుణమన్నారు. ఈ ఘటనకు సంబంధించి లోతైన కుట్రలు దాగివున్న నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు జరిపించాలని, బాధ్యులైన ప్రతిఒక్కరిపై చర్యలు తీసుకోవాలని, వైసీపీ సేవలో తరిస్తున్న పోలీసులను పక్కనబెట్టాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికలు, ప్రచారాలను దృష్టిలో పెట్టుకొనే గతంలో జీవో 1ను తీసుకొచ్చి విపక్షాల గొంతునొక్కాలని చూశారన్నారు. అసలు విపక్షాల సభలు, సమావేశాలు, ర్యాలీలు జరగకుండా చూడాలని కుట్రలు చేశారని మండిపడ్డారు. ఇబ్బందులు సృష్టించడం, అవాంఛనీయ ఘటనలు జరిగితే విపక్షాలపై నిందలు వేయడమే వారి దురాలోచనగా కనిపిస్తోందని అన్నారు. ఆ నిరంకుశ, ప్రజాస్వామ్య వ్యతిరేక జీవోను కోర్టులు అడ్డంగా కొట్టేశాయని వెల్లడించారు. అందుకే ఇప్పుడు విపక్ష సభలను మరో రూపంలో అడ్డుకోవాలని, అలజడులు సృష్టించాలని ప్రయత్నాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రధాని సభలో మూడుసార్లు కరెంట్ పోవడం, ప్రధాన వేదిక వద్ద భద్రతను సరిగా పట్టించుకోకపోవడం, ట్రాఫిక్ నియంత్రణను గాలికొదిలేయడం.. ఇవన్నీ కావాలని చేసినట్లే కనిపిస్తున్నాయని ఆరోపించారు. సీఎం జగన్ తన సొంత సామాజికవర్గానికి చెందిన వ్యక్తులకే కీలక జిల్లాల ఎస్పీలుగా పోస్టింగ్‌లు ఇచ్చి ప్రతిపక్షాలపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయంపై తాము ఎంతోకాలంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా, ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. విపక్షాలకు కీలకమైన భారీ బహిరంగ సభ పర్యవేక్షణా బాధ్యతలు పరమేశ్వర్‌రెడ్డి, తిరుమలేశ్వర్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, మాధవరెడ్డికి అప్పగించడంలో ఆంతర్యం ఏంటని నిలదీశారు ప్రత్తిపాటి. ప్రధాని భద్రత, జనం రద్దీ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను ఎందుకు పట్టించుకోవలేదో ఎన్నికల సంఘం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తక్షణమే డీజీపీని తొలగించి పోలీస్ వ్యవస్థ మొత్తం ఈసీ అధీనంలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి కోరారు.



### అమలాపురంలో.. మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల డిమాండ్

అమలాపురం (చైతన్యరథం): దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరైన చిలకలూరిపేట "ప్రజాగళం" సభ భద్రతలో నిర్లక్ష్యం వ్యవహరించిన పోలీస్ ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని అమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు అమలాపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు. లక్షలాది మంది జనం తోసుకొస్తుంటే నియంత్రించవలసిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతం అని ఆయన ప్రశ్నించారు. బిజెపి - టీడీపీ - జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో న భవిష్యత్తు అన్నట్టు విజయవంతమైందని తెలిపారు. మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ట్రాఫిక్ జామ్ వల్ల వేలాది మంది సభకు రాలేకపో యారని, ఏపీ ప్రజల కష్టాలు తనకు తెలుసని ఏపీ ప్రజలకు అండగా ఉంటానని... ఏపీ ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరి సభ ద్వారా తెలుస్తుందని ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపునిచ్చారు.

పోల్స్ ఎక్కిన వారు దిగాలని, వారిని స్థానిక పోలీసులు నియంత్రించాలని స్వయంగా ప్రధాని చెప్పారంటే పోలీసుల వైఖరి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టిడిపి, జనసేన బిజెపి నేతలు కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దంతులూరి శ్రీనివాసరాజు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ పాల్గొన్నారు.



### అనపర్తిలో.. చర్యలు తీసుకోవాలని నల్లమిల్లి ఆగ్రహం

దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరిపేట బొప్పూడి "ప్రజా గళం" సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నాతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని అనపర్తి నియోజకవర్గం ఎన్‌డిఏ ఉమ్మడి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బిక్కవోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరిపేట బొప్పూడి "ప్రజా గళం" సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నాతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని, అందుకు కారణమైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలన్నారు. లక్షలాది మంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతం ? బీజేపీ , టీడీపీ , జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో నభవిష్యత్ అన్నట్టు విజయవంతమైంది. మూడు పార్టీలా కార్యకర్తలు ,అభిమానులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాది మంది సభకు రాలేకపోయారు.
ప్రధానిజి భద్రత,జనం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పోలీస్ బాస్లు ఎందుకు పట్టించుకో లేదో చీఫ్ ఎలక్షన్ కమిషన్ సమగ్ర విచారణ చేయాలి. బాధ్యతరాహిత్యంగా వ్యవహరించిన పల్నాడు ఎస్పిపై చర్యలు తీసుకోవాలి. జగన్ రెడ్డి ప్రభుత్వంతో పాటు అందులో పని చేస్తున్న కొంందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టిం చేందుకు ప్రయ త్నించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ , జనసేన, బీజేపీ నేతలు , కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారు.

### విజయవాడలో.. పోలీసుల నిర్లక్ష్యంపై ఆగ్రహించిన ఎంఎస్ బేగ్



సీఎం ఆకాశంలో వెళుతున్నా ట్రాఫిక్ ఆపేవారు...ప్రధానమంత్రి సభకు భద్రత కల్పించలేరా అని విజయవాడ పశ్చిమ టీడీపీ నాయకులు ఎం.ఎస్ బేగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరిపేట బొప్పూడి "ప్రజాగళం" సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నాతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు. మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారన్నారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాదిమంది సభకు రాలేకపోయారు. ప్రధాన మంత్రి ఈ సభ ద్వారా ఒకటి స్పష్టం చేశారు, ఏపీ ప్రజల కష్టాలు తనకు తెలుసనని, వచ్చే ఐదేళ్ల ఎంతో కీలకమైనవని ఆయన చెప్పారు, ఏపీ ప్రజలకు తను ఎప్పుడు అండగా ఉంటానన్నారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి, దోపిడీలలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వంతో పాటు అందులో పనిచేస్తున్న కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించాం´న్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సభను బ్రహ్మాండంగా విజయవంతం చేశారని తెలిపారు.



### నరసాపురంలో..తెలుగు మహిళా నేత డా.రాజ్యలక్ష్మి శిరిగినీడి

"ప్రజాగళం" సభ భద్రతా వైఫల్యంపై ఈ రోజు నర్సాపురంలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, తెలుగు మహిళా నేత డా.రాజ్యలక్ష్మి శిరిగినీడి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ బీజేపీ, టీడీపీ, జనసేన తొలి ఎన్డీయే సభ నభూతో నభవిష్యత్ అన్నట్లు విజయవంతమైందన్నారు. మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేశారని రాజ్యలక్ష్మి హర్షం వ్యక్తంచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిలకలూరిపేట సభలో ఐదేళ్ళ జగన్‌రెడ్డి పాలనలో వైసీపీ నేతల అవినీతిపై ప్రధాని మాట్లాడటం వైసీపీకు చెంపపెట్టు అన్నారు. ప్రజలకు వైసీపీ నుంచి విముక్తి కలగాలంటే ఎన్డీఏ కూటమి గెలవాలని పిలుపునవ్వడం రాష్ట్ర భవిష్యత్తు గ్యారెంటీ ఇచ్చినట్లైందన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలంటే టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఘన విజయం సాధించాలన్నారు. ఆరోగ్యశ్రీ లాంటి అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తున్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటూ అంతా తామే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటుందని ఎద్దేవా చేశారు. లక్షలాది మంది ప్రజలు హాజరైన ప్రధాని సభలో ప్రజలను నియంత్రించాల్సిన కనీస బాధ్యత పోలీస్ అధికారులకు లేదా? అని రాజ్యలక్ష్మి ఘాటుగా ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోడి చిలకలూరి పేట " ప్రజాగళం" సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డా. రాజ్యలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కమిటీ కార్యదర్శి తాయారు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చల్లా పద్మావతి, బండి స్వర్ణలత, రేకపల్లి లక్ష్మి, సుంకర రాజకుమారి, అల్లాడి మాధవీలత, కంభాల వెంకట లక్ష్మి, చింతా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



### మైలవరంలో.. ప్రధానికి భద్రతా వైఫల్యమా అంటూ మండిపడ్డ దేవినేని

సాక్షాత్తు దేశ ప్రధాని వస్తే... కనీస భద్రత కల్పించారా ? ప్రజాగళం సభ భద్రతా వైఫల్యంపై విచారణ చేపట్టాలని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా డిమాండ్ చేవారు. విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సభలో క్రౌడ్ మేనేజ్ మెంట్ బాధ్యత ఎవరిది అని ప్రశ్నించారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని,అవినీతి, దోపిడీలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారన్నారు. అనేక పథకాలకు కేంద్రం నిధులిస్తున్నా ఏపీ ప్రభుత్వం సొంత స్టిక్కర్లు వేసుకుంటా అంతా తామే ఇస్తున్నట్టు ప్రచారం చేసుకుంటోందని ప్రధాని చెప్పింది నూటికి నూరుపాళ్లు నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాదిమంది సభకు రాలేకపోయారన్నారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి, దోపిడీలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారన్నారు. ఏపీ ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరి సభ ద్వారా తెలుస్తోందని, ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపునిచ్చారన్నారు.



### కొవ్వూరులో.. ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు

లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం పోలీసుల నిర్లక్ష్యానికి సంకేతమని ముప్పిడి వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్త చేశారు.

చాగల్లు మండలం చాగల్లు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ళ హరిబాబు స్వగృహం నందు ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో టీడీపీ-బీజేపీ-జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు, టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమని రామకృష్ణ , టీడీపీ నాయకులు ఆళ్ళ హరిబాబు, కేతా సాహెబ్, నాదెళ్ల శ్రీరామ్, దొంగ రామకృష్ణ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరి పేట బొప్పూడి "ప్రజాగళం" సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నాతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలి. లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతం? బీజేపీ, టీడీపీ, జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో నభవిష్యత్ అన్నట్టు విజయవంతమైంది. మూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొన్ని సభను విజయవంతం చేశారు. ఏపీ ప్రజలకు అండగా ఉంటానన్నారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని, అవినీతి, దోపిడీలో అధికార వైసీపీ నేతలు పోటీ పడ్డారని సభ ద్వారా ప్రధాని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వంపై ప్రజాగ్రహం ఏ స్థాయిలో ఉందో చిలకలూరి సభ ద్వారా తెలుస్తోందని, ఈ అరాచక పాలనకు అంతం పలుకుదామని ప్రధాని పిలుపునిచ్చారు.

## రష్యా తదుపరి భారత రాయబారిగా వినయ్‌కుమార్



[illegible]

## అరుణాచల్ ప్రదేశ్‌పై మొండి వాదనలు మానండి

### చైనాకు భారత్ ఘాటైన జవాబు

[illegible]



[illegible]

## భారత నౌకాదళానికి బల్గేరియా అధ్యక్షుడు కృతజ్ఞతలు

[illegible]



[illegible]

## చైనాలో తగ్గిపోయిన జననాలు

### ప్రసూతి సేవల విభాగాన్ని మూసివేస్తున్న ఆసుపత్రులు



[illegible]

## డ్రగ్స్ తీసుకున్నది నిజమే

### అంగీకరించిన ఎలాన్ మస్క్



[illegible]

## లావుగా ఉన్నారని విమానం నుంచి దించేశారు

### ఇద్దరు మహిళలకు చేదు అనుభవం



[illegible]

## విమానం గాల్లో ఉండగా వ్యక్తి ఆత్మహత్యాయత్నం

[illegible]

# జగన్‌ది ఓటమి బాట

# కూటమిది గెలుపు బాట



## NEWS18 న్యూస్18 చెప్పింది

| టీడీపీ కూటమికి | వైసీపీకి |
| --- | --- |
| 18 ఎంపీ స్థానాలు | 07 ఎంపీ స్థానాలు |

## INDIA TV ఇండియా టీవీ చెప్పింది

| టీడీపీ కూటమికి | వైసీపీకి |
| --- | --- |
| 17 ఎంపీ స్థానాలు | 08 ఎంపీ స్థానాలు |